జాతీయ తెలుగు దినపత్రిక

# ప్రజాపాలన

NEWS IS RIGHT

Published from Hyderabad, Vishakhapatnam, Vijayawada*

https://prajapalana.com/epaper.php

చదవండి... చదివించండి... చందాదారులుగా చేరండి...
జాతీయ తెలుగు దినపత్రిక
ప్రజాపాలన
న్యూస్ ఈజ్ రైట్
6-2-29/3/12, 3వ అంతస్తు,
దౌలత్ ప్లాజా, లక్డీకాపూల్, హైదరాబాద్ - 004
వివరాలకు సంప్రదించండి : 8886022523

సంపుటి 5 సంచిక 42 | హైదరాబాద్, డిసెంబరు 02 గురువారం 2021 | 8 పేజీలు | వెల : 5.00



## ఈ నెలఖారుకు 100 శాతం వ్యాక్సినేషన్ పూర్తి కావాలి

హైదరాబాద్ : ఈ ఏడాది డిసెంబర్ 31వ తేదీ వరకు వంద శాతం వ్యాక్సినేషన్‌ను పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్లను, వైద్యాధికారులను రాష్ట్ర వైద్యారోగ్య శాఖ మంత్రి హరీశ్‌రావు ఆదేశించారు. కొవిడ్ పరిస్థితులపై మంత్రి హరీశ్‌రావు నేతృత్వంలో మంత్రివర్గ ఉపసంఘం భేటీ అయింది. వీడియో కాన్ఫరెన్స్ ద్వారా నిర్వహించిన ఈ సమావేశంలో కలెక్టర్లు, వైద్యాధికారులు, విద్యా శాఖ అధికారులు కూడా పాల్గొన్నారు. కొవిడ్ పరిస్థితులు, ఒమిక్రాన్ వేరియంట్‌తో పాటు వ్యాక్సినేషన్ ప్రక్రియపై చర్చించారు. ఈ సందర్భంగా మంత్రి హరీష్ రావు మాట్లాడుతూ.. ప్రపంచ వ్యాప్తంగా కొత్త వేరియంట్ ఒమిక్రాన్ వచ్చినందున మూడవ దశను సమర్ధ వంతంగా ఎదుర్కొనేలా సిద్ధంగా ఉండాలన్నారు. వ్యాక్సిన్ తక్కువ జరిగిన ప్రాంతాలను గుర్తించి జిల్లా కలెక్టరులు, వైద్య అధికారులు ప్రజాప్రతినిధుల భాగస్వామ్యంతో నూరు శాతం పూర్తి చేయాలని సూచించారు. గ్రామాలు, మండలాలు, వార్డులు, మున్సిపాలిటీలలో వంద శాతం వ్యాక్సినేషన్ పూర్తి చేయుటకు పోటీతత్వం పెంచాలని సూచించారు.

## లోక్‌సభలో టీఆర్ఎస్ .. ఎంపీల ఆందోళన

### ధాన్యం సేకరణ కోసం డిమాండ్




న్యూఢిల్లీ: పార్లమెంట్ ఉభయసభల్లో టీఆర్ఎస్ ఎంపీలు నిరసన స్వరం పెంచారు. ధాన్యం సేకరణపై కేంద్రం సమగ్ర విధానం తీసుకురావాలని డిమాండ్ చేస్తున్నారు. రాజ్యసభ రేపటికి వాయిదాపడగా.. లోక్‌సభలో టీఆర్ఎస్ ఎంపీల ఆందోళన కొనసాగుతున్నది. పార్టీకి చెందిన 9 మంది ఎంపీలు వెల్‌లోకి దూసుకెళ్లి బైఠాయించారు.

ధాన్యం సేకరణపై ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేశారు. ప్రభుత్వ వ్యతిరేక నినాదాలు రాసివున్న ప్లకార్డులు ప్రదర్శించారు. టీఆర్ఎస్ సభ్యుల నినాదాలతో లోక్‌సభ హోరెత్తింది. తెలంగాణ రైతాంగాన్ని న్యాయం జరిగేవరకు తమ పోరాటం ఆగదని వారు స్పష్టంచేశారు.



## ఎన్డీఏ అంటేనే లెక్కలు ఉండని ప్రభుత్వం..

### కేంద్రంపై కేటీఆర్ ఫైర్

హైదరాబాద్ : కేంద్రంలో అధికారంలో ఉన్న ఎన్డీఏ ప్రభుత్వంపై రాష్ట్ర ఐటీ, పురపాలక శాఖ మంత్రి కేటీఆర్ తీవ్ర స్థాయిలో విరుచుకుపడ్డారు. పార్లమెంట్ సమావేశాల్లో విపక్ష సభ్యులు అడుగుతున్న పలు ప్రశ్నలకు కేంద్ర మంత్రులు సమాధానం దాటవేస్తున్న విషయం తెలిసిందే. గతంలో కూడా పలు అంశాలను విపక్షాలు ప్రస్తావిస్తే.. జవాబు చెప్పకుండా దాటవేత ధోరణి ప్రదర్శించారు. వాటిలో కొన్ని అంశాలను మంత్రి కేటీఆర్ లేవనెత్తుతూ.. ఎన్డీఏ అంటే నో డాటా అవేలబుల్ అని ట్వీట్ చేశారు. కేంద్రం వద్ద చనిపోయిన ఆరోగ్య కార్యకర్తల లెక్కలుండవు. కరోనా వల్ల మూతపడ్డ పరిశ్రమల లెక్కలుండవు. వలస కూలీల మరణాలపై లెక్కలుండవు. కరోనాతో ఉపాధి కోల్పోయిన వారి లెక్కలుండవు. కేంద్రం ప్రకటించిన రూ. 20 లక్షల కోట్ల ప్యాకేజీ లబ్ధిదారుల లెక్కలుండవు. రైతు ఆందోళనల్లో మృతి చెందిన అన్నదాతల మరణాలపై లెక్కలుండవు అని కేటీఆర్ తన ట్వీట్‌లో పేర్కొన్నారు. ఈ ట్వీట్‌కు కొన్ని జాతీయ మీడియా క్లిప్పులతో పాటు లోక్‌సభలో ప్రశ్నోత్తరాలకు సంబంధించిన నోట్‌ను ట్యాగ్ చేశారు.

## సినిమా టికెట్ల ధరల పెంపునకు అనుమతి..

### తెలంగాణ హైకోర్టు కీలక ఆదేశం..



హైదరాబాద్: తెలంగాణ హైకోర్టు కీలక ఉత్తర్వులు జారీ చేసింది. టికెట్ల ధరల పెంచేందుకు థియేటర్లకు ధర్మాసనం అనుమతిచ్చింది. థియేటర్ల యాజమాన్యాలు ఇటీవల టికెట్ల ధరల పెంపునకు అనుమతివ్వాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరిన సంగతి తెలిసిందే. అఖండ, ఆర్ఆర్ఆర్, పుష్ప తదితర బడ్జెట్ సినిమాలకు ధరలు పెంచుతామని థియేటర్ల యాజమన్యాలు తెలిపాయి. ఒక్కో టికెట్‌పై రూ. 50 పెంచేందుకు అనుమతివ్వాలంటూ విజ్ఞప్తి చేశాయి. అయితే.. ఈ విషయంపై ప్రభుత్వం నుంచి ఎలాంటి స్పందన రాకపోవడంతో థియేటర్ల యాజమాన్యాలు తెలంగాణ హైకోర్టును ఆశ్రయించాయి. అయితే.. థియేటర్ల యాజమాన్యాలు దాఖలు చేసిన పిటిషన్‌పై ధర్మాసనం బుధవారం విచారణ చేపట్టింది. ఈ సందర్భంగా హైకోర్టు కీలక ఆదేశాలను వెలువరించింది. ఒక్కో టికెట్‌పై రూ. 50 మేర పెంచేందుకు అనుమతిస్తూ మధ్యంతర ఉత్తర్వులు జారీ చేసింది. అయితే.. విచారణ సందర్భంగా థియేటర్ల తరపున న్యాయవాది.. ఈ విషయంపై ప్రభుత్వం స్పందించడం లేదంటూ పేర్కొన్నారు. కాగా.. హైకోర్టు ఉత్తర్వులతో భారీ సినిమాల టికెట్ల రేట్లు పెరగనున్నాయి. అయితే.. ఇప్పటికే ఉన్న ధరలకు అదనంగా మరో రూ. 50 వరకు ధరలు పెరగనున్నాయి.

## సిరివెన్నెల అంత్యక్రియలు పూర్తి



హైదరాబాద్, పాటల సిరిసంపన్నుడు సిరివెన్నెల సీతారామశాస్త్రి ఇక లేరు అన్నది అభిమానులు జీర్ణించుకోలేనిది. ఆయన కలం ఇక సిరాను చిందించక మౌనముద్రలో ఉంటుందన్నది తట్టుకోలేనిది. జూబ్లీహిల్స్ మహా ప్రస్థానంలో నేడు ఆయన అంత్యక్రియలు పూర్తయ్యాయి. నేటి ఉదయం భౌతిక ఖాయాన్ని సిరివెన్నెల ఇంటి నుంచి ఫిలింఛాంబర్ కి తరలించారు. అక్కడ వేలాదిగా అభిమానులు ఆయన కడచూపు కోసం తపించారు. సినీరాజకీయ నాయకులు సిరివెన్నెల పార్థీవ దేహానికి నివాళులు అర్పించారు. చాలామంది సిరివెన్నెలతో అనుబంధాన్ని నెమరు వేసుకున్నారు. అనంతరం మహా ప్రస్థానానికి యాత్ర కొనసాగింది. పెద్ద కుమారుడు సాయి వెంకట యోగేశ్వర శర్మ నిప్పంటించారు. ఆయన అంతిమయాత్ర అలా ముగిసింది.

ఏపీ ప్రభుత్వం తరపున..గేయ రచయిత సిరివెన్నెల సీతారామశాస్త్రి పార్థివదేహానికి ఏపీ సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి పేర్ని నాని నివాళులర్పించారు. తెలుగు జాతి గర్వించదగ్గ గొప్ప రచయిత సిరివెన్నెల అని మంత్రివర్యులు పేర్కొన్నారు. ఏపీ ప్రజల తరపున సిరివెన్నెల కుటుంబసభ్యులకు ఆయన ప్రగాఢ సానుభూతి తెలిపారు. సిరివెన్నెల కుటుంబానికి ఏపీ ప్రభుత్వం అండగా ఉంటుందన్నారు.

## ఆందోళనలో మరణించిన రైతుల డేటా లేదు: కేంద్రం



న్యూఢిల్లీ: కేంద్రం మరోసారి ఆశ్చర్యకరమైన వార్త చెప్పింది. వివాదాస్పద సాగు చట్టాలకు వ్యతిరేకంగా ఆందోళన చేస్తూ వందలాది రైతులు మరణించిన విషయం తెలిసిందే. అయితే ఈ మరణాలకు సంబంధించిన డేటా తమ దగ్గర లేదని కేంద్రం ప్రకటించింది. కేంద్ర వ్యవసాయ శాఖ మంత్రి నరేంద్రసింగ్ తోమర్, బుధవారం పార్లమెంట్‌లో ఆరు ప్రశ్నలకు సమాధానంగా ఈ విషయాన్ని వెల్లడించారు. అంతే కాకుండా డేటా తమ దగ్గర లేనందువల్ల రైతులకు పరిహారం ఇవ్వలేమని ఆయన తేల్చి చెప్పారు. దీంతో కేంద్ర ప్రభుత్వంపై ప్రతిపక్షాలు తీవ్ర స్థాయిలో విరుచుకుపడుతున్నాయి. రైతుల మరణాలపై డేటా లేదని కేంద్ర ప్రభుత్వం ఇలా చెప్పడం ఇది రెండవసారి. జూలై-ఆగస్టులో జరిగిన వర్షాకాల సమావేశాల్లో కూడా రైతుల మరణాలపై తమ వద్ద డేటా లేదని ప్రభుత్వం తెలిపింది. సాగు చట్టాలకు వ్యతిరేకంగా నిరసన చేస్తూ సుమారు 800 మంది రైతులు మరణించారని బీజేపీయేతర పార్టీలు సహా అనేక మంది చెబుతున్నారు. వీరికి పరిహారం కూడా పంజాబ్ ప్రభుత్వం ప్రకటించింది. కొద్ది రోజుల క్రితం వీరికి పరిహారం ఇస్తామని తెలంగాణ ముఖ్యమంత్రి కేసీఆర్ కూడా ప్రకటించారు. ఆయా రాష్ట్రాలకు లభించిన డేటా కేంద్ర ప్రభుత్వానికి ఎందుకు లభించలేదని ప్రతిపక్షాలు విమర్శిస్తున్నాయి.



## పెన్షన్ తీసుకునే వారికి కేంద్రం గుడ్ న్యూస్

న్యూఢిల్లీ: వృద్ధ పెన్షనర్లకు కేంద్ర ప్రభుత్వం గుడ్ న్యూస్ చెప్పింది. లైఫ్ సర్టిఫికెట్ సమర్పించే గడువును పొడగించింది. పెన్షనర్లు తాము బతికే ఉన్నామని ఏటా పోస్టాఫీసు లేదంటే బ్యాంకుల్లో లైఫ్ సర్టిఫికెట్ తప్పనిసరిగా సమర్పించాలి. అయితే ఇది ప్రతి ఏడాది నవంబర్ 30వ తేదీలోపు సమర్పించాల్సి ఉంటుంది. అయితే ఈసారి ఈ గడువును డిసెంబర్ 31కి పెంచింది. దేశంలో కొవిడ్-19 దృష్ట్యా ఈ నిర్ణయం తీసుకున్నట్లు కేంద్రం ఓ ప్రకటనలో పేర్కొంది. కొవిడ్ వల్ల ఎక్కువగా ఇబ్బందులు ఎదుర్కొనేది వృద్ధులేనని కేంద్రం పేర్కొంది. ఇప్పటికీ సర్టిఫికెట్ సమర్పించని వారు చాలా మంది ఉన్నారని, వారి ప్రయోజనాలు కూడా ప్రభుత్వానికి ముఖ్యమని పేర్కొన్నారు.

## కారు ప్రమాదంలో ముగ్గురు మృతి

సిద్దిపేట: జిల్లాలో జరిగిన ఘోర ప్రమాదంలో ముగ్గురు మృతి చెందారు. బావిలో కారుపడిన ఘటనలో దానిలో ప్రయాణిస్తున్న ఇద్దరు మృత్యువాత పడ్డారు. వీరితో పాటు వీరిని రక్షించడానికి బావిలోకి దిగిన గజ ఈతగాడు నర్సింహులు కూడా మృతి చెందారు. కారులో మృతి చెందిన వారిని తల్లి భాగ్యలక్ష్మి, కొడుకు ప్రశాంత్‌గా పోలీసులు నిర్ధారించారు. దుబ్బాక మండలంలోని చిట్టపూర్ గ్రామంలో బావిలో పడిన కారును ఎట్టకేలకు పైకి తీసుకు వచ్చారు. మృతల కుటుంబ సభ్యుల, బంధువుల రోదనతో ఆ ప్రాంతమంతా నిండిపోయింది.

## ఎమ్మెల్యే కోటా ఎమ్మెల్సీల గెజిట్ నోటిఫికేషన్ విడుదల



హైదరాబాద్ : తెలంగాణలో ఎమ్మెల్యే కోటా ఎమ్మెల్సీల గెజిట్ నోటిఫికేషన్ బుధవారం విడుదలైంది. ఇటీవల కొత్తగా ఎన్నికైన ఆరుగురు ఎమ్మెల్సీలకు సంబంధించి నోటిఫికేషన్ జారీ అయింది. దీంతో నేటి నుంచి ఎమ్మెల్సీల పదవీకాలం ప్రారంభమైంది. ఎమ్మెల్యే కోటా ఎమ్మెల్సీలుగా గుత్తా సుఖేందర్ రెడ్డి, కడియం శ్రీహరి, బండా ప్రకాశ్, వెంకట్రామిరెడ్డి, తక్కళ్లపల్లి రవీందర్ రావు, పాడి కౌశిక్ రెడ్డి ఎన్నికైన విషయం విదితమే.

స్నేహ మ్యూచువల్లీ ఎయిడెడ్ కో-ఆపరేటివ్ సొసైటి లిమిటెడ్

PAY BACK TO SOCIETY — SNEHA CLUB | SNEHA MACS

గత 20 సం॥లు గా సమాజ మార్పుకోసం కంపెనీకి వచ్చే లాభాలను పేదప్రజల కనీస అవసరాల కోసం ఖర్చు చేస్తూ సోషల్ ఇంజనీరింగ్ చేస్తున్నాం.

SCHEDULE OF INTEREST RATES ON FIXED & R.D. ACCOUNTS

| Term | General | Senior Citizens |
|---|---|---|
| 180 Days - 1 Year | 7% | 7.5% |
| 1 Year - 2 Years | 8% | 8.5% |
| 2 Years - 3 Years | 9% | 9.5% |
| 3 Years - 5 Years | 10% | 10.5% |
| Above 5 Years | 11% | 11.5% |
| Savings Bank A/c | 5% | 5% |
| Recurring Deposit | 6% | 6.5% |

J.B. RAJU, IIS, vrs
Ambassador
Dr. B.M. Vinod Kumar IFS Retd
Nerella Koteswara Rao DGM vrs BSNL
Dr. Guduri Seethamaha Lakshmi
M. Padma Sarma D.E. vrs BSNL
G. Kenny Bob
Dr. N. Venkateswarlu Principal Retd, Govt. Dental College
P.M. Raju. Chief Engineer, Retd
A. Punna Rao Chief Manager, Retd, Canara Bank
Arepally Rajendar DGM vrs, NTPC
S. Rama Krishna

Chairman : Dr. K. Siva Bhagya Rao, IRS vrs

CONTACT :
Hyderabad 76600 27682, 7842106355
Visakhapatnam 0891-2791205, 9246663046, 7660027696, 7660027664
Vijayawada 76600 27670, 900062111
Tirupathi 94400 77239
Bapatla 94403 20562
Ponnur 99089 91763
Cherukupalli 79958 56068
Karlapalem 76600 27676

H.No. 6-29/3/12, 3rd Floor, Daulat Plaza, Lakdikapul, Hyderabad - 500 004
E-mail : snehamacsltd@gmail.com

## రెండు లక్షల ఇన్సూరెన్స్ చెక్కు అందజేత..

తల్లాడ డిసెంబర్ 1 (ప్రజాపాలన న్యూస్): ఏపీజీవీబీ బ్యాంకు ఖాతాదారులకు ఇన్సూరెన్స్ లో భాగస్వాములు కండి జీవితంలో ధీమాగా ఉండండని తల్లాడ ఏపీజీవీబీ బ్యాంకు మేనేజర్ శివసతీష్ అన్నారు. బ్యాంకు ద్వారా సంవత్సరానికి మూడు వందల ముప్పై రూపాయలు ప్రధానమంత్రి జీవనజ్యోతి పథకం, ప్రధానమంత్రి జీవన్ సురక్ష పన్నెండు రూపాయలు సంవత్సరానికి ఖాతాదారులు బ్యాంకులో చెల్లించడం ద్వారా ఇన్సూరెన్స్ వర్తిస్తుందని అన్నారు. అలాగే రూపాయలు 1000 ప్రమాద బీమా చెల్లించిన వారికి 20 లక్షల రూపాయలు వర్తిస్తాయి అని తెలిపారు. బ్యాంకు ఖాతాదారులు అందరూ ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని అన్నారు. ఇటీవల కాలంలో మృతిచెందిన కొత్తపల్లి సుగుణ 330 రూపాయలు ఇన్సూరెన్స్ కట్టుకోవడం భర్త తిరుపతయ్య 2 లక్ష రూపాయల చెక్కును బ్యాంకు మేనేజర్ బుధవారం అందజేశారు. ఈ కార్యక్రమంలో సతీష్ అకౌంటెంట్ సౌభాగ్య, ఫీల్డ్ ఆఫీసర్ సంతోషి, రవికుమార్, క్యాషియర్ రవికుమార్, సిబ్బంది రామారావు, రమేష్, అన్నారుగూడెం బ్యాంకు మిత్ర తాళ్లూరు వెంకటరమణ, పాల్గొన్నారు.

## అసంఘటిత రంగ కార్మికుల సమస్యలను వెంటనే పరిష్కరించాలి



ఏన్కూరు : అసంఘటిత రంగ కార్మికుల సమస్యలను పరిష్కరించాలని సిఐటియు మండల కార్యదర్శి ఏర్పుల రాములు అన్నారు ఏనుకూరు మండలం లోని మండల కేంద్రంలో మార్కెట్ యార్డ్ నందు పని చేస్తున్నటువంటి హమాలీ కార్మికులు ప్రమాద బీమా సౌకర్యం కల్పించాలని పీఎఫ్ ఈఎస్ఐ సౌకర్యాలను ప్రభుత్వం కల్పించాలని అసంఘటిత రంగ కార్మికులు అయిన కార్మికులకు 50 సంవత్సరాల పెన్షన్ సౌకర్యం కల్పించాలని ఆయన అన్నారు హమాలీ కార్మికులు రేయనక పగలనక పని చేస్తున్నటువంటి పనిచేస్తున్నప్పటికీ వారికి ఎటువంటి సౌకర్యాలు లేక రోజువారీగా పెరుగుతున్న నిత్యావసర సరుకుల ధరల వల్ల వారిపై పెను భారం పడుతుందని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు అనేక సంవత్సరాలుగా కార్మికులు పోరాడి సాధించుకున్న అటువంటి చట్టాలను సైతం కేంద్ర ప్రభుత్వం నిర్వీర్యం చేస్తోందని ఆయన అన్నారు కార్మిక చట్టాలను రద్దు చేయాలనుకుంటే కార్మిక లోకం తిరుగుతుందని ఆయన ప్రభుత్వాన్ని హెచ్చరించారు అసంఘటిత రంగ కార్మికులకు నిత్యావసర సరుకులు ప్రభుత్వమే అందించాలని ఆయన అన్నారు ఈ కార్యక్రమంలో హమాలీ మేస్త్రి ఆకుల కోటేశ్వరరావు చారి తిరుపతి తిరుపతి రావు వెంకటేశ్వర్లు సత్యం రమేష్ తదితరులు పాల్గొన్నారు



## ఆరేళ్లలో 4611 కోట్ల దోపిడీ

హైదరాబాద్, డిసెంబర్ 1, :హైదరాబాద్‌లో కొంతకాలంగా సైబర్ నేరాల సంఖ్య గణనీయంగా పెరిగిపోయింది. పోలీసులు ఎన్ని కట్టుదిట్టమైన చర్యలు తీసుకుంటున్నా ప్రజల అత్యాశ, అమాయకత్వం కారణంగా సైబర్ మోసగాళ్లు ఎప్పటికప్పుడు సరికొత్త మార్గాల్లో రెచ్చిపోతూనే ఉన్నారు. ఇలా ఆరేళ్లలో సైబర్ మోసాల కింద హైదరాబాదీలు ఎంత నష్టపోయారో తెలిస్తే కళ్లుబైర్లు కమ్మడం ఖాయం. రోజుకు రూ. 2,13,49,092.. నెలకు రూ. 64,04,72,775.. ఏడాదికి రూ. 768,56,73,302.. ఆరేళ్లల్లో రూ. 4611,40,39,817.. నగరంలో సైబర్ మోసగాళ్లు కొట్టేసిన మొత్తమిది. 2015?2020 మధ్య ఆరేళ్ల కాలంలో 9,101 మోసాల కేసుల్లో హైదరాబాద్ వాసులు కోల్పోయింది అక్షరాలా 4వేల కోట్ల 6వందల 11 కోట్ల 40 లక్షల రూపాయలు.ప్రజల్లో ఉన్న ఆశ, అమాయకత్వం, నమ్మకమే లక్ష్యంగా సైబర్ నేరగాళ్లు మోసపాలకు తెరలేపుతున్నారు. సైబర్ మోసాలకు పాల్పడుతున్న నేరగాళు చిక్కే అవకాశాలు చాలా తక్కువగా ఉంటున్నాయి. ఎవరికి ఫిర్యాదు చేయాలన్నది సామాన్యులకు స్పష్టంగా తెలియక, స్థానిక పోలీసుల నుంచి సరైన స్పందన లేక అనేక కేసులు నమోదు కావట్లేదు. ఒకవేళ ఎఫ్ఐఆర్ నమోదైనా సరైన దర్యాప్తు సాగడం లేదన్న ఆరోపణలు వినిపిస్తున్నాయి. సైబర్ మోసాల్లో సగానికి సగం పోలీసులకు వరకు రావడం లేదని, వచ్చినా అందులో సగం వరకు పరిష్కారం కావడం లేదని తెలుస్తోంది. సైబర్ మోసంలో డబ్బులు పోతే అవి తిరిగి రావడం అసాధ్యమనే చెప్పొచ్చు. అప్పుడప్పుడు హైదరాబాద్ పోలీసులు నిందితులను పట్టుకుని సొమ్ము రికవరీ చేస్తున్నా... ప్రజలు పోగొట్టుకుంటున్న దానితో పోలిస్తే ఆ మొత్తం చాలా తక్కువనే చెప్పాలి.ఇటీవల కాలంలో సైబర్‌నేరగాళ్లు నానాటికీ పేట్రేగుతుండటం, ఆర్థిక నేరాల వల్లే ప్రజలు ఎక్కువ నష్టం పోవడాన్ని పరిగణలోకి తీసుకున్న పోలీసులు అనేక చర్యలు చేపడుతున్నారు. సైబర్ నేరాల పట్ల ఓ వైపు ప్రజలకు అవగాహన కల్పిస్తూనే.. ప్రాథమికంగా దర్యాప్తు అధికారులకు మెళకువలు నేర్పిస్తున్నారు. సెంట్రల్ క్రైమ్ స్టేషన్ (సీసీఎస్) అధికారులకు సైబర్, ఎకనమిక్ నేరాల దర్యాప్తుపై ట్రైనింగ్ ఇవ్వడంతో పాటు అవసరమైన సాంకేతిక పరిజ్ఞానం అందిస్తున్నారు. తీవ్రమైన నేరాల్లో ఆదాయపుపన్ను శాఖతో పాటు ఎన్‌ఫోర్స్‌మెంట్

## వారాంతంలోగా నిర్దేశిత వాక్సినేషన్ లక్ష్యాలను పూర్తి చేయాలి

**జిల్లా కలెక్టర్ భారతి హెూళ్ళికేరి**



మంచిర్యాల బ్యూరో, డిసెంబర్ 1, ప్రజాపాలన.జిల్లాలో వారాంతంలోగా నిర్దేశిత వాక్సినేషన్ లక్ష్యాలను పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ భారతి హెూళ్ళికేరి అన్నారు. బుధవారం జిల్లా కేంద్రంలోని కలెక్టరేట్ భవన సమావేశ మందిరంలో వైద్య, ఆరోగ్య, ప%శీ%చాయతీ అధికారులు, మున్సిపల్ కమిషనర్లు, ప్రత్యేక అధికారులతో వ్యాక్సినేషన్ పై సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ సంబంధిత శాఖల అధికారుల సమన్వయ%శీ%తో జిల్లాలో మొదటి డోసు 95 శాతం పూర్తయిందని, రెండవ డోసు వ్యాక్సినేషన్ కోసం నిర్దేశించిన లక్ష్యాలను వారాంతపు లోగా పూర్తి చేసే విధంగా అధికారులు చర్యలు తీసుకోవాలని అన్నారు. వ్యాక్సినషన్ రెండు డోసులు కార్యక్రమాన్ని ఈ నెల రెండో వారంలోగా వంద శాతం పూర్తి చేయాలని, ప్రత్యేక అధికారులు, వైద్య అధికారులు, ప్రజాప్రతినిధుల భాగస్వామ్యంతో పూర్తి చేయాలని సూచించారు. మొదటి, రెండు డోస్ లు వంద శాతం పూర్తి చేయాలని, వాక్సినేషన్ పై ప్రజలకు అవగాహన కల్పించి ప్రతి ఒక్కరు టీకా తీసుకునేలా చూడాలని తెలిపారు. జిల్లాలో స్పెషల్ డ్రైవ్ నిర్వహించాలని, ప్రజా ప్రతినిధులను భాగస్వామ్యం చేయాలని, స్పెషల్ అధికారులను నియమించాలని తెలిపారు. అసత్య ప్రచారాలు, అపోహలు ప్రజలు నమ్మకుండా ప్రపంచ ఆరోగ్య సంస్థ ద్వారా మీకు అందుతున్న సమాచారం ప్రజలకు అందేలా చర్యలు తీసుకోవాలని జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారులకు ఆదేశించారు. అర్హత గల ప్రతి ఒక్కరు వాక్సినేషన్ తీసుకునేలా తగిన చర్యలు తీసుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా అదనపు కలెక్టర్ మధుసూదన్ నాయక్, బెల్లంపల్లి, మంచిర్యాల రాజశ్వ మండల అధికారులు శ్యామలదేవి, వేణు మున్సిపల్ కమిషనర్లు, ప్రత్యేక అధికారులు, జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి బాలు, వైద్య అధికారులు, సంబంధిత శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## ఓటర్ల సవరణ జాబితా వేగవంతంగా పూర్తి చేయాలి



మంచిర్యాల బ్యూరో, సెంబర్ 1, ప్రజాపాలన. ప్రత్యేక ఓటర్ల నమోదు కార్యక్రమంలో భాగంగా కొత్తగా వచ్చిన దరఖాస్తులను, తొలగించాల్సిన పేర్లను పరిశీలించి వేగవంతంగా సవరణ జాబితాలు సిద్ధం చేయాలని రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి డాక్టర్ శశాంక్ గోయల్ అన్నారు. బుధవారం హైదరాబాద్ నుండి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా అన్ని జిల్లాల కలెక్టర్లతో ఓటరు నమోదు కార్యక్రమం, గరుడ యాప్ వినియోగంపై సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి మాట్లాడుతూ 18 సంవత్సరాలు నిండిన వారిని ఫారం-6 ద్వారా నూతన ఓటర్లుగా నమోదు చేయడాన్ని నిరంతర ప్రక్రియగా కొనసాగించాలని, ప్రస్తుతం ఉన్న ఓటర్ల జాబితాలో చనిపోయిన వారి వివరాలను వారి సంబంధీకులు నుండి ఫారం-7 ద్వారా తీసుకోవాలని లేదా సుమోటోగా తీసుకొని ఓటర్ల జాబితా నుండి తొలగించాలని తెలిపారు. రెండు / మూడు ఎపిక్ కార్డులు కలిగిన ఓటర్లను గుర్తించి తొలగించాలని, శాశ్వతంగా వలస వెళ్ళిన వారిని గుర్తించి వారి పేర్లను ఓటర్ల జాబితా నుండి తొలగించాలని, ఒక పోలింగ్ కేంద్రం పరిధిలో నివాసం ఉండి వేరే పోలింగ్ కేంద్రం పరిధిలో ఓటరుగా నమోదై ఉంటే ఫారం -8 ద్వారా సరిచేయాలని సూచించారు. జిల్లాలో ఉన్న విద్యాలయాల్లో ప్రత్యేక శిబిరాలు ఏర్పాటు చేసి ఓటు ప్రాముఖ్యత, ఆవశ్యకతపై కార్యక్రమాలు నిర్వహించాలని తెలిపారు . ఓటర్లకు తమ పోలింగ్ కేంద్రం సులువుగా తెలుసుకునే విధంగా భారత ఎన్నికల కమీషన్ గరుడ యాప్ రూపొందించిందని, ఈ యాప్ పై ప్రజల్లో విస్తృత ప్రచారం చేయాలని, యాప్ వినియోగంపై బూత్ స్థాయి అధికారులకు శిక్షణ కార్యక్రమాలు నిర్వహించాలని తెలిపారు. ఈ.వి.ఎం. గోదాములను ప్రతి మాసం తనిఖీ చేయాలని, స్థానిక సంస్థల, శాసన మండలి సభ్యుల ఎన్నికలు పకడ్బందీగా నిర్వహించాలని అధికారులను ఆదేశించారు. అనంతరం జిల్లా కలెక్టర్ భారతి హెూళ్ళికేరి మాట్లాడుతూ జిల్లాలో నూతన ఓటర్ల నమోదు, మార్పులు, చేర్పులు, మృతిచెందిన వారి వివరాలు తొలగింపుల కోసం అభ్యర్థులు చేసుకున్న దరఖాస్తులను త్వరగా పరిశీలించి పరిష్కరించడం జరుగుతుందని, ప్రత్యేక శిబిరాలు నిర్వహించి విస్తృత ప్రచారం చేయడంతో పాటు ఓటరు జాబితా సంక్షిప్త సవరణ కార్యక్రమం సంబంధిత అధికారుల సమన్వయంతో వేగవంతంగా చేయడం జరుగుతుందని తెలిపారు.స్థానిక సంస్థల, శాసన మండలి సభ్యుల ఎన్నికలకు సంబంధించి పోలింగ్ ఏర్పాట్లపై పర్యవేక్షించడం జరుగుతుందని, పోలింగ్ ప్రక్రియలో పాల్గొనే ఓటర్లు ఎం.పి.టి.సి.లు, జెడ్. పి.టి.సి. లు, కార్పొరేటర్లు, కౌన్సిలర్లు తప్పనిసరిగా రెండు డోసుల వ్యాక్సినేషన్ తీసుకునేలా చర్యలు చేపడుతున్నట్లు తెలిపారు.ఈ సమావేశంలో జిల్లా అదనపు కలెక్టర్ మధుసూదన్ నాయక్, మంచిర్యాల, బెల్లంపల్లి రాజస్వ మండల అధికారులు వేణు, శ్యామలదేవి, సంబంధిత శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## గ్రామీణ ప్రాంతాల్లో క్రీడలను ప్రోత్సహించాలి: డా.పాల్వాయి



కాగజనగర్, డిసెంబర్ 1, ప్రజా పాలన, ప్రతినిధి : కొమరం భీమ్ ఆసిఫాబాద్ జిల్లా కాగజ్ నగర్ మండలం లోని రామ్ నగర్ విలేజ్ నంబర్ - 13 లో ప్రజా బంధు స్వర్గీయ శ్రీ పాల్వాయి పురుషోత్తం రావ్ జ్ఞాపకార్థం నిర్వహిస్తున్న క్రికెట్ టోర్నమెంట్ లో భాగంగా సిర్పూర్ - విలేజ్ నంబర్ 13 జట్లు తలపడగా ఈ టోర్నమెంట్ లో విజేతగా నిలిచిన సిర్పూర్ టీమ్ మరియు రన్నరప్ గా నిలిచిన విలేజ్ నంబర్ 13 టీమ్ కు బహుమతులు ప్రధానం చేసిన డా. పాల్వాయి హరీష్ బాబు.ఈ సందర్భంగా డా.పాల్వాయి హరీష్ మాట్లాడుతూ యువత క్రీడా స్ఫూర్తిని అలవర్చుకోని ముందుకు సాగాలని యువత వ్యసనాలకు దూరంగా ఉండడంతో పాటు సమాజ నిర్మాణంలో భాగస్వామ్యం కావాలని డా.పాల్వాయి హరీష్ బాబు తెలిపారు.ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు ఈశ్వర్ దాస్, మాజీ సర్పంచ్ విజయ్ ఘరమి, ఓమ్ ప్రకాష్, గోవింద్ మండల్, అమిత్ బిశ్వాస్ అశుతోష్, సంఘాదీప్ దుర్గం, శివ మండల్, ప్రబీర్, సంజీత్ మండల్, సుఖ్ దేవ్ మండల్, గోపాల్ మండల్, సందీప్ మండల్, మహదేవ్ మండల్, బిజ్జు సర్కార్ తదితరులు పాల్గొన్నారు.

## విజయవంతమైన ఏఐకెఎస్ జిల్లా మహాసభలు

**సహకరించిన ప్రతి ఒక్కరికి ధన్యవాదాలు**



బోనకల్ , డిసెంబర్ 1 ప్రజా పాలన ప్రతినిధి:మండల కేంద్రంలో జరిగిన తెలంగాణ రాష్ట్ర రైతు సంఘం( ఏఐకెఎస్) 20 వ జిల్లా మహాసభలు విజయవంతమయ్యాయని ఆహ్వాన సంఘ అధ్యక్షులు తోట రామాంజనేయులు తెలియజేశారు. బోనకల్ మండల కేంద్రంలో జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడుతూదాదాపు ఆరు దశాబ్దాల తర్వాత మధిర తాలూకా ఏరియా లో జరిగిన మధిర తాలూకా ప్రాంతంలో జరిగిన ఈ మహాసభలో 471 మంది రైతు ప్రతినిధులు 18 మండలాల నుండి పాల్గొన్నారన్నారు .ప్రస్తుతం రైతాంగం ఎదుర్కొంటున్న సంక్షోభం సవాళ్లను ఎలా ఎదుర్కోవాలి అన్నది మహాసభలో చర్చించారని రైతు సమస్యల పరిష్కారానికై భవిష్యత్ కార్యాచరణ కూడా ఈ మహాసభలలో వ్యూహరచన చేసుకున్నారన్నారు. ఈ మహాసభల ఏర్పాటుకు సహకరించిన బోనకల్ మండల ప్రజానీకానికి, హాజరైన ప్రతినిధులకు, ఈ మహాసభకు హార్దిక, ఆర్థిక సహకారం అందించిన మండల పురప్రముఖులకు , అధికారులకు, అధికారులకు, చీప్ ప్యాట్రన్స్, ఆహ్వాన సంఘ ప్రధాన కార్యదర్శి ఎంగల ఆనందరావు, ఆర్గనైజింగ్ కార్యదర్శి తూము రోషన్ కుమార్, కోశాధికారి జక్కుల రామారావు, మీడియా కార్యదర్శి ఆకేన పవన్, సహాయ కార్యదర్శులు జక్కా నాగభూషణం, ఏలూరు పూర్ణచంద్రరావు ఉపాధ్యక్షులు పారుపల్లి నరసింహారావు, బుర్రి నాగేశ్వరరావు, పంక్షన్ హాల్ నిర్వాహకులు గణపరపు వెంకటేశ్వరరావు, వంట మెస్త్రీ వెంకటేశ్వరరావు,ఆయన సహాయకులు తదితరులకు ఆయన ధన్యవాదాలు తెలియజేశారు. ప్రచారానికి సహకరించిన మీడియా మిత్రులకు భోజనాలకు సహకరించిన బ్రాహ్మణపల్లి, రాయన్నపేట, మోటమర్రి సిపిఐ గ్రామ శాఖలకు, ఆయన కృతజ్ఞతలుతెలియజేశారు.

# భయపెడుతున్న ఒమిక్రాన్.. అప్రమత్తతే మందు



భయపడి జాగ్రత్తలు మానేయడమా? జాగ్రత్త పడుతూ భయాన్ని వీడటమా? ఎప్పుడైనా రెండోదే అనుసరణీయం! మనం మరింత జాగ్రత్త పడాల్సిన సమయం వచ్చింది. కరోనా మూడో అల రాక, ఉధృతి వంటివన్నీ మనం?మన ప్రవర్తన మీదే ఆధారపడి ఉంటాయని వైద్యులు, శాస్త్రవేత్తలు చెబుతున్న మాటలు, హెచ్చరికలను తీవ్రంగా పరిగణించాల్సిన తరుణమిది. సరికొత్త వైవిధ్యాలతో కోవిడ్ మళ్లీ కోరలు చాస్తోంది. ఐరోపాలో కేసుల సంఖ్య, మరణాల రేటు రమారమి పెరిగింది.రష్యాతో పాటు ఉక్రెయిన్, బ్రిటన్, రుమేనియా తదితర దేశాల్లో కరోనా కలత సృష్టిస్తోంది. రష్యాలో 24 గంటల్లో 1100 మందిపైనే మరణించడంతో అన్నీ మూసేసి, పది రోజుల వేతనంతో కూడిన సెలవును ప్రకటించారు. చైనాలో కొత్త కేసులు పెరుగుతున్న తీరుకు ఆందోళన చెందిన ప్రభుత్వం నలభై లక్షల జనాభా కలిగిన వాయవ్య ప్రావిన్స్ గన్సు రాజధాని లాన్‌జువో నగరంలో సంపూర్ణ లాక్‌డౌన్ విధించింది. నగరంలోకి రైళ్లు, విమానాలను పూర్తిగా నిలిపివేసింది. కోవిడ్?19 వైరస్ కొత్త వైవిధ్యం ఏవై.4.2 కేసులు భారత్‌లోనూ బయటపడ్డాయి. కర్ణాటకలో ఈ కేసుల్ని నిర్ధారించి, అధికా రికంగా ప్రకటించారు. కేసులు పెరుగుతున్నట్టు వైద్యారోగ్య నిపుణులు ప్రకటించారు. ఈ వైరస్ బారినపడ్డ వారిని గుర్తించి, ప్రాథమిక, ద్వితీయ ప్రభావితులపై పరిశోధనలకు నమూనాలను ఇప్పటికే ప్రయోగశాలలకు చేర్చారు. ఇది డెల్టా ప్లస్ రకానికి చెందిన సరికొత్త వైవిధ్యం. దీని ప్రభావంపై జరుగుతున్న పరిశోధన ఫలితాలను బట్టి ఇదెంత ప్రమాదకారి? వైరస్ వ్యాప్తి, వ్యాధి విస్తరణ?తీవ్రత! వంటివి నిర్ధారిస్తారు. లోగడ బి.1.617 వైవిధ్యం భారత్‌లో సృష్టించిన అలజడి కోవిడ్?19 రెండోఅల ఉధృతిలో మనమంతా కళ్లారా చూశాం! అపార ప్రాణ నష్టం జరిగింది. గత కొంతకాలంగా మొత్తమ్మీద దేశంలో కేసుల సంఖ్య తగ్గినట్టే కనిపిస్తున్నా... అక్కడక్కడ తగ్గక పోవడం, కేరళ వంటి ప్రాంతాల్లో మళ్లీ పెరగటం ఆందోళన కలిగిస్తోంది.కేరళతో పాటు పొరుగు నున్న కర్ణాటక, తమిళనాడులో నెలకొన్న పరిస్థితుల దృష్ట్యా రెండు తెలుగు రాష్ట్రాలు ఇప్పుడిప్పుడే మరింత అప్రమత్తమయ్యాయి. కేంద్రం కూడా తరచూ రాష్ట్రాలను హెచ్చరిస్తోంది. కోవిడ్ ప్రభావం తగ్గిందనే తలంపుతో అలక్ష్యం చేయొద్దని, పౌరులు కోవిడ్‌కు తగ్గ ప్రవర్తన (సిఎబి)తో కనీస జాగ్రత్తలు పాటించాలని సూచిస్తోంది. ఒకటో అల ఉధృతి తగ్గుతున్న క్రమంలో మన నిర్లక్ష్యానికి, సర్కార్ల అలసత్వానికి తగిన మూల్యమే చెల్లించాల్సి వచ్చింది. రెండో అలలో పెరిగిన ఉధృతి, జరిగిన ప్రాణ నష్టం అనుభవాల్ని గుణపాఠంగా గ్రహించి అప్రమత్తంగా ఉండాల్సిన సంధికాలపు సందర్భమిది. ప్రభుత్వాలు నిర్ణయాల పరంగా, వైద్య విభాగం సన్నద్ధతపరంగా, పౌరసమాజం స్వీయ నియంత్రణతో వ్యవహరించాలి. రాగల ప్రమాద ఆస్కారాన్ని తగ్గించాలి. ఇది మనందరి ఉమ్మడి కర్తవ్యం!అక్కడక్కడ కోవిడ్ కేసులు పెరుగుతూ, కొత్త వైవిధ్యాలు పొడచూపుతున్న ఈ సమయంలోనే ఉపఎన్నికలు, పండుగలు, ఇతర శుభకార్యాలున్నాయి. వాటిల్లో పాల్గొనేవారి సంఖ్యా పరిమితులకు మనవాళ్లెప్పుడో తిలోదకాలిచ్చారు. ఎక్కడ చూసినా, జనం ఏ బెరుకూ?జాగ్రత్తలు లేకుండా పెద్ద సంఖ్యలో గుమిగూడుతున్నారు. జనాభాలో 75 శాతానికి పైబడి మాస్కులు లేకుండానో, నామ మాత్రంగా ధరించో ఉంటున్నారని ఒక అధికారిక సర్వేనే వెల్లడించింది. భౌతిక దూరాలు పాటించడం, శానిటైజర్ల వినియోగం కూడా తగ్గింది. ఇప్పుడు దాదాపు ఏ కట్టడీ (లాక్‌డైన్) లేదు. ఆంధ్ర ప్రదేశ్‌లో రాత్రిపూట కర్ఫ్యూ ఇంకా అమలవుతోంది. దేశమంతా బడులు, కళాశాలలు, ఇతర విద్యా సంస్థల్ని తెరిచారు. సినిమాలు, మాల్ సెంటర్లు, వాణిజ్యం, వర్తకం వంటి కార్యకలాపాల కేంద్రాలన్నింటినీ తెరచుకొమ్మన్నారు. విధి?నిషేధాలతో జనహితంలో కట్టడి పాటించడం ఒకవైపు, రోజువారీ కార్యకలాపాల్ని పునరుద్ధరించి, ఆర్థిక వ్యవస్థను పరుగెత్తించడం మరోవైపు... ప్రభుత్వాలకు పరస్పర విరుద్ధ ప్రయోజనాంశాలు! పరిస్థితులు చెయిదాటి మళ్లీ కట్టడి విధించాల్సిన పరిస్థితులే వస్తే... పౌరులు, ముఖ్యంగా పేద అల్పాదాయ వర్గాలు ఇబ్బందుల్ని ఎదుర్కోవాల్సి వస్తుంది. ముఖ్యంగా దినకూలీలు! ఇది పునరావృతం కాకుండా పౌరసమాజమే చొరవ తీసుకోవాలి. మాస్కులు ధరించడం, భౌతికదూరం పాటించడం, నిరంతర పరిశుభ్రత బాధ్యతగా భావించి, పాటించాలి.సామూహిక రోగనిరోధకతపై ఆశలు సన్నగిల్లుతున్నాయి. బూస్టర్ డోస్‌ల అవసరం పెరుగు తోంది. వివిధ దేశాల్లో అందుకోసం ప్రత్యేక అనుమతులు ఇస్తున్నారు. వెనుకబడిన పలు దేశాల్లో ఇంకా తొలి విడత టీకా ప్రక్రియ కూడా పూర్తి కాలేదు. ఈ అసమానతలు మంచిది కాదు. మనం వంద కోట్ల టీకాలివ్వడం ఇటీవలే పూర్తిచేసుకున్నాం. మూడో అల వచ్చినా తట్టుకునేలా ఆక్సిజన్ సరఫరా, పడకల అందుబాటు, ఇతర వైద్య వ్యవస్థల్ని రాష్ట్ర?కేంద్ర స్థాయిలో సమకూర్చుకుంటున్నాం.రెండు టీకాలు తీసుకున్న తర్వాత కొన్ని నెలలకు రోగనిరోధకత పడిపోయి వ్యాధులు ప్రబలే ప్రమాదముందని ఓ అధ్యయన నివేదిక చెబుతోంది. దానికి విరుగుడుగా అందరూ బూస్టర్ డోస్ తీసుకోవాల్సి ఉంటుందనే ప్రచారం మిన్నంటింది. కోవిడ్‌ని ఎదుర్కొనే క్రమంలో ప్రపంచ జనమంతా ఇలా నిరంతం టీకాలు, బూస్టర్లు తీసుకుంటూనే ఉండాల్సి వస్తే, ఇదొక ఫార్మా కార్పొరేట్?పారిశ్రామిక రంగం దీర్ఘకాలిక కుట్రేవో? అన్న అనుమానాలకు బలం చేకూరుతోంది. ఇలాంటి అరిష్టాలన్నీ అధిగమించి గట్టెక్కాలంటే పౌరుల అప్రమత్తత, జాగ్రత్తలే ప్రధానం!

# డిసెంబర్ 31వ తేది వరకు మొదటి, రెండో దోసు పూర్తి చేయాలి: జిల్లా కలెక్టర్ నిఖిల



వికారాబాద్ బ్యూరో 01 డిసెంబర్ ప్రజాపాలన : డిసెంబర్ 31వ తేది వరకు మొదటి, రెండో డోసు వంద శాతం పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్లను, వైద్య అధికారులను రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ మంత్రి తన్నీరు హరీష్ రావు ఆదేశించారు. బుధవారం హైదరాబాద్ నుండి జిల్లా కలెక్టర్లు, అదనపు కలెక్టర్లు, వైద్య అధికారులు, పంచాయతీ అధికారులతో వ్యాక్సినేషన్ పై రాష్ట్ర పరిశ్రమల, ఐటీ శాఖ మంత్రి కల్వకుంట్ల తారక రామారావు, విద్యా శాఖ మంత్రి సబితా ఇంద్రారెడ్డి, సిఎస్ సోమేష్ కుమార్ లతో కలిసి వైద్య ఆరోగ్య శాఖ మంత్రి హరీష్ రావు వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించి సమీక్షించారు. ఈ సందర్భంగా మంత్రి హరీష్ రావు మాట్లాడుతూ ప్రపంచ వ్యాప్తంగా కొత్త వెరియంట్ ఒమ్రికాన్ వచ్చినందున మూడవ దశ ఎదుర్కొనేలా సంసిద్ధంగా ఉండాలన్నారు. వ్యాక్సినేషన్ రెండు డొసులు వంద శాతంను ఈ నెల 31 వరకు పూర్తి చేయాలని సూచించారు. ఎక్కడ అయితే తక్కువ వ్యాక్సిన్ వేశారో గుర్తించి జిల్లా కలెక్టరులు, వైద్య అధికారులు ప్రజాప్రతినిధుల భాగస్వామ్యంతో పూర్తి చేయాలని సూచించారు. గ్రామాలు, మండలాలు, వార్డులు, మున్సిపాలిటీ లలో వంద శాతం వ్యాక్సినేషన్ పూర్తి చేయుటకు పోటీ తత్వం పెంచాలని సూచించారు. రాష్ట్రంలో మొదటి డోసు తొంబై శాతం పూర్తి అవడానికి వైద్య ఆరోగ్య, మున్సిపల్, పంచాయతీ శాఖలు సమన్వయంతో పని చేయడం వల్ల సాధ్యమైనదని అన్నారు. మొదటి, రెండు డోస్ లు ప్రతి జిల్లాలో వంద శాతం పూర్తి చేయాలని, వాక్సినేషన్ పై ప్రజలకు అవగాహన కల్పించి ప్రతి ఒక్కరు కోవిడ్ టీకా తీసుకునేలా చూడాలని తెలిపారు. ప్రతి గ్రామాన్ని, మండలాన్ని, మున్సిపల్ వార్డును, జిల్లాను వంద శాతం వ్యాక్సిన్ అయినట్లుగా తీర్చిదిద్దేందుకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని తెలిపారు. ప్రతి జిల్లాలో స్పెషల్ డ్రైవ్ నిర్వహించాలని, ప్రజా ప్రతినిధులను భాగస్వామ్యం చేయాలని, స్పెషల్ అధికారులను నియమించాలని ఆదేశించారు. ఐటీ, పురపాలక శాఖ మంత్రి కెటిఆర్ మాట్లాడుతూ మనమందరం మొదటి రెండు దశల ద్వారా పొందిన అనుభవాలను దృష్టిలో ఉంచుకుని మూడవ దశ రాకుండా తగిన జాగ్రత్తలు తీసుకోవాలని, మూడవ దశను ఎదుర్కొనేందుకు అధికారులు, ప్రజా ప్రతినిధులు సిద్ధంగా ఉండాలన్నారు. అసత్య ప్రచారాలు, అపోహలు ప్రజలు నమ్మకుండా ప్రపంచ ఆరోగ్య సంస్థ ద్వారా మీకు అందుతున్న సమాచారం ప్రజలకు అందేలా చర్యలు తీసుకోవాలని ఆరోగ్య శాఖ అధికారులకు సూచించారు. జిల్లాలలో ఎన్ని బెడ్స్, ఆక్సిజన్ బెడ్స్ అందుబాటులో ఉన్నాయన్న సమాచారం ప్రజలకు అందించాలని వైద్య అధికారులను ఆదేశించారు. విద్యాశాఖ మంత్రి సబితా రెడ్డి మాట్లాడుతు స్కూల్స్, కాలేజీలు ప్రారంభమైనందున గురుకులాల్లో తగిన జాగ్రత్తలు తీసుకోవాలని జిల్లా విద్యాశాఖ అధికారులకు సూచించారు. టీచింగ్, నాన్ టీచింగ్ సిబ్బంది అంత రెండు డోసులు వాక్సినేషన్ తీసుకున్నారని తెలిపారు, విద్య సంస్థలలో విద్యార్థులకు ఎలాంటి ఇబ్బందులు రాకుండా చర్యలు తీసుకోవాలని తెలిపారు. 18సంవత్సరాలు నిండిన విద్యార్థులు వ్యాక్సిన్ తీసుకునేలా చూడాలి అని అన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ నిఖిల మాట్లాడుతూ, జిల్లాలో ఇప్పటి వరకు మొదటి డోజ్ 82 శాంతం పూర్తి చేయడం జరిగిందని, రెండవ డోజ్ 20 శాంతం మాత్రవే నిర్వహించినట్లు తెలిపారు. మొదటి డోజ్ తీసుకొని రెండవ డోజ్ కు అర్హులైన 27,646 మందిని స్పెషల్ డ్రైవ్ నిర్వహించి అందరికి గురువారం నుండి వాక్సినేషన్ పూర్తి చేస్తామని మంత్రికి తెలిపారు. జిల్లాలోని 08 %ూ౨జ% లలో తక్కువ శాంతం వాక్సినేషన్ చేయడం జరిగిందన్నారు. ఇట్టి నాలుగు %ూ౨జ% లలో ఈరోజు నుండి జిల్లా అదనపు కలెక్టర్లు, వైద్య అధికారులు, స్పెషల్ ఆఫీసర్లతో పాటు కలెక్టర్ కూడా స్వయంగా మున్సిపల్ వార్డులు, గ్రామ పంచాయతీలలో పర్యటించి అందరికి వాక్సినేషన్ వేయడం జరుగుతుందన్నారు. ప్రతి ఇంటికి ఒకటికి నాలుగు సార్లు వెళ్లి డిసెంబర్,15 లోగా వాక్సినేషన్ చేసి పూర్తి చేస్తామన్నారు. వికారాబాద్ జిల్లాలో వాక్సినేషన్ లక్ష్యం వంద శాంతం పూర్తి చేసేందుకు ప్రతిరోజు అధికారులతో సమీక్ష సమావేశాలు నిర్వహించి వేగవంతిచేయాలనీ వైద్య ఆరోగ్య శాఖ మంత్రి హరీష్ రావు కలెక్టర్ ను సూచించారు. స్పెషల్ ఆఫీసర్లు, తహసీల్దార్లు, ఎంపీడీఓలు, వైద్య అధికారులను భాగస్వాములు చేసి ఇప్పటి వరకు వాక్సినేషన్ వేయించుకొని వారిని గుర్తించి లక్ష్యం పూర్తి చేయాలని ఆదేశించారు. విద్యా శాఖ మంత్రి కూడా ఈరోజు వికారాబాద్ జిల్లాకు వచ్చి కోవిడ్ వాక్సినేషన్ పై సమీక్షా సమావేశం నిర్వహిస్తారని తెలిపారు. మున్సిపల్ కౌన్సిలర్ల సహాయంతో పట్టణాలలోని అన్ని వార్డులు, కాలనీలలో ఒక్కటికి నాలుగు సార్లు వెళ్లి ప్రతి ఒక్కరికి వాక్సినేషన్ చేయాలని కలెక్టర్కు సూచించారు. ఈ కార్యక్రమంలో జిల్లా అదనపు కలెక్టర్లు మోతిలాల్, చంద్రయ్య, మున్సిపల్ చైర్మన్ మంజుల రమేష్, జడ్పీ సీఈఓ జానకి రెడ్డి, జిల్లా వైద్య అధికారి తుకారం, జిల్లా విద్యా శాఖ అధికారి రేణుకదేవి, %ణ=ణూ% కృష్ణన్, డీపీవో మల్లారెడ్డి వికారాబాద్, తాండూర్, పరిగి, కొడంగల్ మున్సిపల్ కమీషనర్లు తదితరులు పాల్గొన్నారు.

## సి.పి.ఎం ఖమ్మం జిల్లా కమిటీ సభ్యుడిగా ఎన్నికైన శీలం నరసింహారావు సిపిఎం పార్టీ తరపున అభినందనలు



మధిర డిసెంబర్ 1 ప్రజాపాలన ప్రతినిధి :సిపిఎం మహాసభల్లో నరసింహారావు జిల్లా లా కమిటీ సభ్యుడు అయినందుకు కు అభినందనలు తెలుపుతూ సీపీఐఎంఖమ్మం జిల్లా మహాసభలు ఉత్సాహపూరిత వాతావరణంలో రెండురోజుల పాటు ఖమ్మంలోని ఎంబీ గార్డెన్స్ వేదగిరి శ్రీనివాసరావు నగర్ లో నిర్వహించిన ఈ మహాసభలకు జిల్లా వ్యాప్తంగా 550 మంది ప్రతినిధులు హాజరయ్యారు. ప్రతి మూడేళ్లకోసారి పార్టీ మహాసభలు నిర్వహించి నూతన కార్యవర్గాన్ని ఎన్నుకోవడంతో పాటు భవిష్యత్ కార్యాచరణ, తీర్మానాల ఆమోదం చేసుకుని తదనుగుణంగా ఉద్యమాలను ముందుకు తీసుకెళ్లడం ఆనవాయితీ. దీనిలో భాగంగా ఎంతో క్రమశిక్షణాయుతంగా ఈ మహాసభలను నిర్వహించారు. నూతన కమిటీకి ప్రతినిధులు ఏకగ్రీవ ఆమోదం తెలిపారు. మొత్తం 17 తీర్మానాలను ప్రవేశపెట్టగా వాటిన్నింటినీ ఆమోదించారు. ఈ ఎన్నికల్లో భాగంగా సి.పి.ఎం ఖమ్మం జిల్లా కమిటీ సభ్యుడిగా మధిర కు చెందిన శీలం. నరసింహారావు ఏనుకున్నారు. శీల నరసింహారావు పార్టీ ప్రస్థానం 19 86 లో సిపిఎం పార్టీ సభ్యత్వాన్ని స్వీకరించారు, 1995లో అయ్యవారిగూడెం కోపరేటివ్ బ్యాంక్ సొసైటీ అధ్యక్షుడు ఎన్నికయ్యారు. మొదటిసారిగా ఎర్రుపాలెం మండల కార్యదర్శి గా 2001 లో ఎన్నికయ్యారు. 2001 నుంచి 2013 వరకు వరుసగా మూడుసార్లు ఏకగ్రీవంగా ఎర్రుపాలెం మండల కార్యదర్శి గా పని చేశారు, అనంతరం సిపిఎం పార్టీ డివిజన్ అవసరాల నిత్య మధిర కేంద్రానికి సి ఐ టి యు బాధ్యతలు చేపట్టారు, తరువాత సీపీఎం పార్టీలో వచ్చిన మార్పుల ప్రకారం డివిజన్ కేంద్రాలను రద్దు చేయడం మూలంగా మూడు సంవత్సరాల టౌన్ కన్వీనర్గా బాధ్యతలు నిర్వహించారు. మొన్న జరిగిన 21వ మహాసభలో జిల్లా కమిటీ సభ్యులుగా ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. పార్టీలో పలు బాధ్యతలు చేపట్టి తన వంతు కర్తవ్యం నిర్వహించారు. లిఈ సందర్భంగా జిల్లా కమిటీ సభ్యులు శీలం. నరసింహారావు మాట్లాడుతూ తన పై నమ్మకం ఉంచి పార్టీ బాధ్యతలను అప్పగించినందుకు పార్టీ పెద్దలందరికీ పేరు పేరున కృతజ్ఞతలు తెలిపారు.

## డిసెంబర్ 3 నుండి ప్రథమ సంవత్సరం ఒకేషనల్ ప్రాక్టికల్స్ : డీఐఈఓ




కాగజనగర్, డిసెంబర్ 1, ప్రజా పాలన, ప్రతినిధి : కుమ్రంభీం ఆసిఫాబాద్ జిల్లాలో ఈ నెల 3 వ తేదీ నుండి ఒకేషనల్ ప్రథమ సంవత్సరం ప్రాక్టికల్స్ నిర్వహించబడతాయని జిల్లా మాధ్యమిక విద్యాధికారి డా.శ్రీధర్ సుమన్ బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఇంటర్మీడియేట్ బోర్డ్ ఆదేశానుసారం జిల్లాలో గత విద్యాసం అడ్మీషన్ పొంది ప్రస్తుతం ద్వితీయ సంవత్సరం చదువుతున్న ఒకేషనల్ విద్యార్థులకు ప్రాక్టికల్ పరీక్షలు నిర్వహించనున్నట్లు తెలిపారు. విద్యార్థులు తమ రికార్డులను కళాశాలల్లో సమర్పించాలని అన్నారు. పరీక్ష సిలబస్, ప్రశ్నాపత్ర నమూనాలను బోర్డు వెబ్ సైట్ ద్వారా పొందవచ్చని తెలిపారు. మొత్తం సిలబస్ లో 70% నుండి మాత్రమే ప్రశ్నలుంటాయని, 50% ప్రశ్నలు ఛాయిస్ ల రూపంలో అదనంగా ఇవ్వనున్నారని తెలిపారు. కళాశాల అధ్యాపకులే ప్రశ్నాపత్రాన్ని రూపొందిస్తారని అన్నారు. ఆన్ జాబ్ ట్రైనింగ్ సంబంధిత రికార్డులను పరిశీలించి మార్కులు నమోదు చేస్తారని తెలిపారు. జిల్లా వ్యాప్తంగా 8 కళాశాలల్లో 887 మంది విద్యార్థులకు ఈ పరీక్షలుంటాయని ఆయా విద్యార్థులు వెంటనే సంబంధిత ప్రిన్సిపాల్లను, అధ్యాపకులను సంప్రదించాలని తెలిపారు.

## విఆర్ఓ పదవి పోయినా...పైరవీలకు కొదువలేదు



వికారాబాద్ బ్యూరో 01 డిసెంబర్ ప్రజాపాలన : రెవెన్యూ శాఖలో విఆర్ఓ లు అవినీతి, అక్రమాలకు పాల్పడుతున్నారనే ఉద్దేశ్యంతో విఆర్ఓ వ్యవస్థను ప్రభుత్వం రద్దు చేసింది. విఆర్ఓ లపై వచ్చిన అనేక అవినీతి ఆరోపణల నేపథ్యంలోనే ప్రభుత్వం తగు నిర్ణయం తీసుకుంది. ప్రస్తుతం పని చేస్తున్న విద్యార్థులను రెవెన్యూ అధికారులు తమ అవసరాలకు వినియోగించుకొని పబ్బంగడుపుతున్నారు. చింత చచ్చినా పులుపు చావని కొందరు విఆర్ఓ లు పదవి పోతేనేమి..పైరవీలకు కొదువా అనే చందంగా వ్యవహరిస్తున్నారు. విఆర్ఓలకు ప్రస్తుతం ఎటువంటి అధికారాలు లేకున్నా అన్నింటా తలదూరుస్తున్న పదవీచ్యుత విఆర్ఓ ఉదంతం ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది. గతంలో ప్రముఖ ప్రజాప్రతినిధితో ఛివాట్లు తిన్నా తన వక్రబుద్ధిని మార్చుకోకపోవడం విశేషం. ధారూర్ మండలం కేరెల్లి విఆర్ఓగా పని చేసిన శంకర్ నాయక్ పైరవీకారునిగా అవతారమెత్తినట్లు పలువురు ఆరోపిస్తున్నారు. ఇటీవల కొండాపూర్ కుర్దు గ్రామానికి చెందిన రైతుల దగ్గర అటవీ ప్రాంతంలో నక్ష బాట వేసుకోవడానికి రైతుల వద్ద నుంచి పెద్ద మొత్తంలో డబ్బులు వసూలు చేసినట్లు ఆరోపణలు గుప్పుమన్నాయి. అటవీ శాఖ అధికారిణి తనకు దగ్గరి బంధువు అవుతుందని, ఆమెను కూడా చూసుకోవాల్సి ఉంటుందని రైతుల వద్ద నుంచి పెద్ద మొత్తంలో డబ్బులు వసూలు చేసినట్టు ఆరోపణలు వచ్చాయి. కళ్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ డబ్బులు త్వరగా ఇప్పిస్తానని చెప్పి తహసిల్దార్ కు డబ్బులు ఇవ్వాల్సి ఉంటుందని లబ్ధిదారుల నుంచి పది వేల రూపాయల నుంచి 20 వేల రూపాయల వరకు వసూలు చేసినట్టు పలువురు లబ్ధిదారులు ఆరోపించారు. రియల్ ఎస్టేట్ వ్యాపారుల నుంచి నో పిటి, కాస్రా, పహాణి తదితర సర్టిఫికెట్లు ఇప్పిస్తానని , దీనికి గాను తాసిల్దార్, ఇతర అధికారులకు డబ్బులు ఇవ్వాల్సి ఉంటుందని వసూలు చేయడమే లక్ష్యంగా పని చేస్తున్నట్లు పలువురు ఆరోపిస్తున్నారు. కొండాపూర్ కుర్దు గ్రామంలో పలు రైతులకు విరాసత్ చేసినందుకు దీనికి బదులుగా సదరు రైతుల నుంచి బంగారు కాయిన్లను బహుమతి తీసుకున్నట్టు ఆరోపణలు ఉన్నాయి. జిల్లా స్థాయిలో ఉన్న ముఖ్య అధికారి కూడా తనకు బంధువు అవుతారని విఆర్ఓ శంకర్ నాయక్ అడ్డూ అదుపు లేకుండా అక్రమాలకు పాల్పడుతున్నట్లు ఆరోపణలు వస్తున్నాయి. జిల్లా స్థాయి అధికారి, అటవీ శాఖ అధికారి, తాసిల్దార్ లను అడ్డుగా పెట్టుకొని సదరు వీఆర్వో అవినీతికి పాల్పడుతున్నట్లు ఆరోపణలు వస్తున్నాయి. ఇప్పటికైనా జిల్లా కలెక్టర్ స్పందించి అవినీతి, అక్రమాలకు పాల్పడుతున్న శంకర్ నాయక్ ధారూర్ మండలం నుంచి మరో మండలానికి బదిలీ చేయాలని పలువురు కోరుతున్నారు.

## 'ఈ నెల14 న మాదిగ విద్యార్థుల చలో ఢిల్లీ"

### ఎంఎస్పి జిల్లా కోఆర్డినేటర్ రేగుంట మహేష్ జాతీయ మహాసభ విజయవంతం చేయండి



ఆసిఫాబాద్ జిల్లా ప్రతినిధి డిసెంబర్ 01 (ప్రజాపాలన) : ఈనెల 14న చలో ఢిల్లీ మాదిగ విద్యార్థుల జాతీయ మహాసభ విజయవంతం చేయాలని ఎంఎస్పి జిల్లా కోఆర్డినేటర్ రేగుంట మహేష్ పిలుపునిచ్చారు. బుధవారం జిల్లా కేంద్రంలోని మాతృశ్రీ డిగ్రీ కళాశాలలో ఎమ్మార్పీఎస్, ఎమ్మెస్పీ, సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా రేగుంట మహేష్ మాట్లాడుతూ ఎస్సీ రిజర్వేషన్లు వర్గీకరణకు చట్టబద్ధత కల్పించాలని, ఎమ్మార్పీఎస్, ఎం ఎస్ పి నాయకులు గ్రామాలలో ఉన్నటువంటి మాదిగ కుల బంధువులను, ఎమ్మార్పీఎస్ నాయకులను,కలుస్తూ ఈనెల 14 న ఢిల్లీలో జరిగే జాతీయ మహాసభను విజయవంతం చేయడానికి మాదిగ విద్యార్థులతో పాటు, యువకులు, ఉద్యోగులు, జిల్లాలోని మాదిగ కుల బాంధవులందరు ఢిల్లీకి రావాలని ఎం ఎస్పి జిల్లా కోఆర్డినేటర్ రేగుంట మహేష్, ఎమ్మార్పీఎస్ మండల నాయకులు సాగర్ మాదిగ లు పిలుపునిచ్చారు. ఎస్సీ కులాలలోని 59 కులాలకు జనాభా దామాషా ప్రకారం రిజర్వేషన్ ఫలాలు దక్కాలని రాజ్యాంగంలోని న్యాయ సూత్రాలు అమలు కావాలని పోరాటాన్ని నిర్మించాలన్నారు. లక్షలాదిమంది మాదిగల తో హైదరాబాద్ నగరాన్ని దిగ్బంధం చేసి 2000 సంవత్సరంలో ఎస్సీ రిజర్వేషన్లు ఏ బి సి డి లు గా వర్గీకరించి చట్టాన్ని సాధించారన్నారు. విద్యారంగంలో వేలాది సీట్లు పొందారని, గ్రూప్ వన్ గ్రూప్ టూ లు అనేక రంగాలలో మాదిగలు గణనీయమైన సంఖ్యలో నాడు ఉద్యోగంలో చేరారన్నారు. ఈ సమయంలోనే రాజకీయరంగంలో పంచాయితీ నుండి పార్లమెంటు వరకు మన ప్రాతినిధ్యం కూడా అనూహ్యంగా పెరిగిందని, రేపు జరగబోయే పార్లమెంట్ సమావేశంలోనే ఎస్సీ ఏబిసిడి వర్గీకరణ బిల్లును ఆమోదించాలన్నారు. ప్రతి గ్రామం నుండి మాదిగ కులస్తులు మేము సైతం అంటూ ఈ నెల14న ఛలో ఢిల్లీ కి తరలి వచ్చి జాతీయ మహాసభలను విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో బీసీ సంఘం నాయకులు సిరికొండ సాయి కృష్ణ, వడ్లూరి చందూ, విద్యార్థి నాయకులు రాజేష్,సాయి కుమార్, రవీందర్, ప్రకాష్, బాలేష్ సోనియా, శైలజ,తదితరులు పాల్గొన్నారు.

## చిన్న చెరువులో వాకింగ్ ట్రాక్ నిర్మించవద్దని రైతుల ఆందోళన



ఇబ్రహీంపట్నం డిసెంబర్ 1 ప్రజా పాలన ప్రతినిధి :పట్నం చిన్న చెరువులో 72,73 సర్వేనెంబర్ లో 47 ఎకరాల భూమిని భూములలో వాకింగ్ ట్రాక్ నిర్మించవద్దని, తమకు ఎఫ్ టి ఎల్ పట్టాలు అందజేయాలని ఆందోళనకు దిగారు. ఈ సందర్భంగా రైతు నాయకుడు ముత్యాల రాజశేఖర్ రావు మాట్లాడుతూ గత వందల ఏళ్ళ క్రితం నుండి ఇక్కడ మా తాత,ముత్తాతలు వ్యవసాయం చేసి పంట పండించేవారని, ఇట్టి భూములకు గతంలో కూడా భూమి శిస్తూ చెల్లించామని ఆ రసీదులు, దానికి సంబంధించిన ఆధారాలు తమ వద్ద ఉన్నాయని పేర్కొన్నారు. వ్యవసాయానికి అనువుగా ఉన్న ఈ చెరువు ఎఫ్టీఎల్ భూములలో వాకింగ్ ట్రాక్ పార్క్ నిర్మించడం వల్ల తమ భూములను కోల్పోతామని, అందువల్ల ఎట్టి పరిస్థితుల్లోనూ ఇక్కడ వాకింగ్ ట్రాక్ నిర్మించడానికి ఒప్పుకోమని, అదేవిధంగా ప్రభుత్వం రైతుల మీద దయ చూపి తమకు ఎఫ్టీఎల్ పట్టాలు ఇప్పించాలని కోరారు. ప్రభుత్వం నుండి మాకు సరైన సమాధానం రాకుంటే భవిష్యత్తులో తమ ఆందోళన ఉధృతం చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో రైతులు ముత్యాల అశోక్, రాజేందర్, మహేందర్, సంతోష్, ముత్యాల బాలరాజు, ముత్యాల యాదయ్య, బుద్ధి జైహింద్, ఏసుదాస్, బుద్ధి దీపక్ ముత్యాల శ్రీరాములు, వెంకటేష్, నరసింహ్మ , రాజమణి యాదగిరి,పాండు, సంతోష్, లింగం, హరీష్, మల్లేష్ తదితరులు పాల్గొన్నారు.




ప్రజాపాలన

సంపాదకీయం

గురువారం 02, డిసెంబరు 2021

## సామ్రాజ్యవాదంపై రైతుల విజయం

ప్రభుత్వం కనీస మద్దతు ధరను ప్రకటించినా, ఆ ధరకే కొనుగోళ్ళు జరిగితీరాలని నిర్దేశించడం సాధ్యం కాదు. ఇప్పుడున్న పద్ధతిలోనే, ప్రభుత్వ పర్యవేక్షణ లోనే ఎంపిక చేసిన కేంద్రాలలో మాత్రమే కొనుగోళ్ళు జరగాలన్నా (మూడు నల్ల చట్టాలూ రద్దయ్యాక) అందరికీ కనీస మద్దతు ధర లభించదు. అందుచేత కనీస మద్దతు ధరను అందరికీ దక్కేట్టు గ్యారంటీ చేసే ఒక చట్టపరమైన వ్యవస్థ ఉనికి లోకి రావాలి. అందుకే రైతులు కనీస మద్దతు ధరపై చట్టాన్ని తేవాలని పట్టుబడుతున్నారు. అటువంటి చట్టమే వస్తే ఆ తర్వాత ప్రభుత్వం తనకు తోచినప్పుడల్లా కొనుగోలు బాధ్యత నుండి తప్పుకోలేదు. కొన్ని యుద్ధాలకు ఆ తక్షణ సందర్భాన్ని మించిన ప్రాధాన్యత ఉంటుంది. ఆ సంగతి ఆ పోరాటంలో పాల్గొన్నవారికి పూర్తిగా అవగతం కాకపోవచ్చు. అటువంటిదే ప్లాసీ యుద్ధం. నిజానికి దానిని ఒక యుద్ధం అని కూడా అనలేం. అందులో ఒకవైపు సైన్యాలకు నాయకత్వం వహిస్తున్న వ్యక్తిని అవతలి పక్షం లంచం ఇచ్చి తనపైకి సైన్యాన్ని నడిపించకుండా చూడమని లోబరుచుకుంది. అయినప్పటికీ ఆ ప్లాసీ అడవుల్లో జరిగిన సంఘటనలు ప్రపంచ చరిత్రలో ఒక నూతన శకానికి తెర తీశాయి. రైతు ఉద్యమానికి, మోడీ ప్రభుత్వానికి మధ్య జరిగిన యుద్ధం అదే కోవకు చెందుతుంది. పోరాడుతున్న రైతాంగం ప్రదర్శించిన అసాధారణమైన పట్టుదల ముందు నిలవలేక మోడీ ప్రభుత్వం దిగి వచ్చిందన్నది అందరికీ కనిపించే విషయమే. కాని ఇంకోవిధంగా చూసినప్పుడు అది నయా ఉదారవాదానికి తగిలిన ఎదురుదెబ్బ అని చెప్పవచ్చు. చిన్నరైతు వ్యవసాయాన్ని లొంగదీసుకుని కార్పొరేట్ శక్తులు వ్యవసాయం మీద ఆధిపత్యం సాధించాలనుకున్న నయా ఉదారవాద ఎజెండా ఆ మూడు వ్యవసాయ చట్టాల ద్వారా సాధించాలని పాలకులు ప్రయత్నించారు. ఆ ప్రయత్నానికి ఎదురుదెబ్బ తగిలింది. పైన ప్రస్తావించిన రెండు దృక్కోణాలూ సరైనవే. ఐతే ఈ రెండింటికీ మించి మూడో కోణం కూడా ఉంది. ఆ వైపు నుండి చూస్తే రైతు ఉద్యమ విజయానికి చాలా ప్రాధాన్యత ఉంది. ఐతే ఇది ప్రజల దృష్టిని అంతగా ఆకట్టుకోవడం లేదు. మౌలికంగానే ఈ రైతు విజయం సామ్రాజ్యవాదానికి ఎదురుదెబ్బ. అందువల్లనే పశ్చిమ దేశాల మీడియా మోడీ దిగివచ్చినందుకు తీవ్రంగా విమర్శిస్తోంది. ఐతే ఆ విమర్శలకు అంతగా మనం ఆశ్చర్యపడనవసరం లేదు. సామ్రాజ్యవాదం ఈ భూగోళం మీద ఉత్పత్తి అయ్యే ఆహారాన్నంతటినీ, ముడిసరుకులను అన్నింటినీ, సహజ వనరులను అన్నింటినీ తన గుప్పెట్లో పెట్టుకోవాలని చూస్తుంది. అందుకే బొగ్గు, ముడి చమురు తదితర శిలాజ ఇంధన వనరులను అదుపు చేయడానికి చూస్తుంది. అలాగే ప్రపంచ వ్యాప్తంగా, ముఖ్యంగా మూడో ప్రపంచ దేశాల్లో మొత్తం భూ వినియోగపు తీరును కూడా అదుపు చేయాలనుకుంటుంది. సమశీతోష్ణ, ఉష్ణ భూమండలాలు ఎక్కువగా ఈ మూడో ప్రపంచ దేశాల్లోనే ఉన్నాయి. ఆ ప్రదేశాల్లో అన్ని రకాల పంటలూ పండినట్టు ఈ సంపన్న పశ్చిమ దేశాల్లో పండవు. వలసవాదం ప్రపంచవ్యాప్తంగా భూ వినియోగాన్ని సంపన్న దేశాలకు లాభసాటిగా ఉండేలా అదుపు చేయడానికి దోహదం చేసింది. ఇండియాలో వలసవాదం ఈ పనిని మరీ అడ్డగోలుగా చేసింది. వలస పాలకులు విధించిన భూ శిస్తులను నిర్ణీత గడువు లోపుగా రైతులు చెల్లించాల్సి వచ్చేది. లేకపోతే ఆ రైతుల భూమిని ప్రభుత్వం స్వాధీనం చేసుకునేది. అందుచేత రైతులు వ్యాపారుల దగ్గర అప్పులు చేసి శిస్తు చెల్లించేవారు. అలా అప్పు ఇచ్చిన వ్యాపారి ఏ పంట పండించాలని కోరితే రైతు ఆ పంటనే పండించాల్సి వచ్చేది. అదికూడా ముందస్తుగా అంగీకరించిన రేటుకే అమ్మవలసి వచ్చేది. ఆ వ్యాపారులు అంతర్జాతీయ మార్కెట్‌లో, ముఖ్యంగా సంపన్న దేశాలలో ఏ యే పంటలకు బాగా గిరాకీ ఉంటుందో ఆ పంటలనే పండించాలని రైతులకు ఆదేశించేవారు. ఇక నల్లమందు విషయంలోనైతే నేరుగా ఈస్ట్ ఇండియా కంపెనీయే, రైతులకు అడ్వాన్సులిచ్చి ఆ పంటను పండించమని చెప్పేది. ఆ విధంగా నీలిమందు, నల్లమందు, పత్తి వంటి పంటలను పండించేలా భూ వినియోగాన్ని సంపన్న దేశాలు నియంత్రించేవి. అంతకు ముందెన్నడూ పండించి ఎరుగని ఆ పంటలను పండించడం కోసం రైతులు ఆహార పంటలకు బదులు ఆ పంటలను సాగు చేయాల్సి వచ్చేది. ఆ పంటలను వలస ప్రభుత్వం రైతుల నుండి కొనడానికి కావలసిన ధనం రైతులిచ్చిన శిస్తుల నుండే పోగుబడేది. అంటే రైతులు ఒక విధంగా ఆ వ్యవసాయ ఉత్పత్తులను సంపన్న దేశాలకు ఉచితంగా ఇచ్చినట్టే. ఇలా సామ్రాజ్యవాద దేశాలు తమ వలసల నుండి చేజిక్కించుకున్న వ్యవసాయ సరుకులలో తమ తమ స్వంత అవసరాలకు పోను మిగిలినవాటిని ఆ యా దేశాలతో ఉన్న వ్యాపార లోటును పూడ్చుకోడానికి ఉపయోగించేవారు. ఇండియాలో బలవంతంగా పండించిన నల్లమందు చైనాకు ఎగుమతి చేసి ఆ దేశంతో బ్రిటన్ కు ఉండే వ్యాపార లోటును భర్తీ చేసుకునేవారు. ఆనాటి నీలిమందు రైతులను ఎంత నిర్దాక్షిణ్యంగా దోచుకునేవారో మనకు అద్దం పడుతుంది 'నీల్‌దర్పణ్' అనే బెంగాలీ నాటకం. 19వ శతాబ్దంలో దీనబంధు మిత్రా రాసిన ఆ నాటక ప్రదర్శనను తిలకిస్తున్న ఈశ్వరచంద్ర విద్యాసాగర్ కోపం పట్టలేక, తన చెప్పుల్ని ఆ నాటకంలో వ్యాపారి వేషం పోషించిన నటుడిపై విసిరివేశారట ! ఆ విధంగా ఖచ్చితంగా భూమి శిస్తు రైతుల నుండి వసూలు చేయడం, ఆ శిస్తును చెల్లించడం కోసం రైతులు వ్యాపారుల వద్దకు అప్పుల కోసం పోయేటట్టు చూడడం, తమకు కావలసిన పంటలను పండించేలా వ్యాపారుల ద్వారా రైతులపై ఒత్తిడి తేవడం, రైతులిచ్చిన శిస్తు సొమ్ము నుండే ఆ పంటలను కొనివేయడం అనే విధానం ఇప్పుడు సంపన్న దేశాల దగ్గర లేదు. పైగా వలసవాదం అంతరించాక ఏర్పడిన ప్రభుత్వాలు అనుసరించిన విధానాలు వ్యవసాయంలో ప్రభుత్వ జోక్యాన్ని చిన్న రైతులకు అనుకూలంగా పెంచాయి. దాని వలన సంపన్న దేశాల అవసరాలతో నిమిత్తం లేకుండా ఇక్కడ వ్యవసాయం సాగుతోంది. ఇప్పుడు ఆ సంపన్న దేశాలకు ఆహారధాన్యాలు అవసరం లేదు. తమకు కావలసిన వేరే ఇతర పంటలను ఇక్కడి రైతులు పండించేలా చేయడం ఆ దేశాలకు సాధ్యం కావడంలేదు. ఇక్కడ ప్రభుత్వం ముందే ప్రకటించిన ధరలకు రైతులు పండించిన ఆహార ధాన్యాలను కొనుగోలు చేస్తోంది. ఈ దేశపు శ్రామిక ప్రజల ఆదాయాలను కుదించివేసి, తద్వారా వారు ఆహారధాన్యాలను కొనుగోలు చేయగల శక్తిని దెబ్బ తీసేలా నయా ఉదారవాద విధానం పొదుపు చర్యల పేరుతో ప్రయత్నించింది. దానివలన శ్రామిక ప్రజల ఆదాయాలు తగ్గిపోయాయి. ఐతే ఆహారధాన్యాల నిల్వలు పేరుకుపోయాయి తప్ప రైతులు వేరే పంటలకు మరలడం లేదు. అందుచేత ఆహార ధాన్యాలకు మద్దతునిచ్చే వ్యవస్థను మొత్తంగా మారిస్తేనే తప్ప సంపన్న దేశాలు కోరుకునే విధంగా ఇక్కడి భూ వినియోగంలో మార్పు రాదు. మితిమీరిన దేశభక్తిని ప్రదర్శిస్తూనే మోడీ ప్రభుత్వం ఆ సామ్రాజ్యవాద దేశాల ప్రయోజనాలను నెరవేర్చడానికి పూనుకుంది. అందుకే ఆ మూడు నల్ల వ్యవసాయ చట్టాలను తెచ్చింది. వ్యవసాయాన్ని కార్పొరేటీకరించడానికే ఆ చట్టాలు తోడ్పడతాయి. అప్పుడే సంపన్న దేశాలు కోరుకునే విధంగా ఇక్కడి భూ వినియోగాన్ని మార్చడం కుదురుతుంది. కార్పొరేట్ల గుప్పెట్లో చిక్కాక రైతులు ఆ కార్పొరేట్ల డిమాండ్ల మేరకు మాత్రమే పంటలను పండించాల్సి వుంటుంది.

# పార్లమెంటు ఎవరి జేబు సంస్థ?



'పార్లమెంట్ సమావేశాల్లో మేము అన్ని అంశాలపై చర్చకు సిద్ధంగా ఉన్నాం. ప్రతిపక్షాలు లేవనెత్తిన అన్ని ప్రశ్నలకు సమాధానం ఇస్తాం' అని ప్రధానమంత్రి నరేంద్రమోదీ శీతాకాల సమావేశాలు ప్రారంభమయ్యే ముందు విలేఖరులతో మాట్లాడుతూ అన్నారు. ఆయన ఈ విధంగా ప్రకటించిన కొద్దిసేపటి తర్వాత పార్లమెంటులో సాగుచట్టాలను వెనక్కు తీసుకునే బిల్లును ప్రభుత్వం కేవలం నాలుగు నిమిషాల్లో ఆమోదింపచేసింది. దాదాపు ఏడాది పాటు అన్నదాతల నిరసన ప్రదర్శనలకు, 750 మంది రైతుల మరణాలకు, అనేక దురదృష్టకరమైన సంఘటనలకు కారణమైన సాగుచట్టాలను ఉపసంహరించుకునే నిర్ణయాన్ని ప్రభుత్వం ఎందుకు తీసుకుందో తెలుసుకునే హక్కు పార్లమెంట్‌కు లేకుండా పోయింది. 'ప్రధానమంత్రే ఈ చట్టాలను వెనక్కు తీసుకున్నారు కదా, ఇంకా చర్చ అవసరం ఏమిటి?' అని పార్లమెంటరీ వ్యవహారాల మంత్రి ప్రహ్లాద్ జోషి అన్నారు. ప్రధానమంత్రి సభానాయకుడన్న విషయం కూడా ఆయన మరిచి పోయినట్లు కనపడుతోంది. ఒక సభానాయకుడిగా ఉన్న వ్యక్తి తాను తీసుకున్న నిర్ణయాల గురించి సభకు వివరించడానికి ఎందుకు వెనుకాడుతున్నారు? సభలో కాకుండా కీలక నిర్ణయాలను సభ వెలుపలే ఎందుకు ప్రకటిస్తున్నారు? గతంలో దేశ ఆర్థిక వ్యవస్థకు సంబంధించి విధాన నిర్ణయాలపై అయినా, మరే ఇతర కీలక పరిణామం జరిగినా ప్రధానమంత్రి స్వయంగా వచ్చి సభకు వివరించేవారు. దేశంలో అత్యంత కీలకమైన ఆర్థిక సంస్కరణలు ప్రవేశపెట్టినప్పుడు నాటి ప్రధాని పివి నరసింహారావు స్వయంగా వచ్చి సభకు ఎన్నోసార్లు ప్రభుత్వ వైఖరిని వివరించారు. చంద్రశేఖర్, ఆడ్వాణీ, హరికిషన్ సింగ్ సూర్జిత్‌లను తన నివాసానికి పిలిపించి చర్చించారు. నూతన పారిశ్రామిక విధానం గురించి ఆయనే నేరుగా చర్చలో జోక్యం చేసుకుని సభకు వివరించారు. వాజపేయి కూడా ఇదే సంప్రదాయాన్ని అనుసరించారు. లోక్‌పాల్ బిల్లు గురించి ఆయన సభకు వివరించారు. రాజకీయాల్లో ప్రమాణాలు ఏ విధంగా దిగజారుతున్నాయో తెలుసుకోవాలంటే గతంలో నేతలు ఏ విధంగా ప్రవర్తించారో, ఇప్పుడు ఏవిధంగా ప్రవర్తిస్తున్నారో పరిశీలిస్తే సరిపోతుంది. రాజ్యాంగ దినోత్సవం రోజు రాజ్యాంగం గురించి మాట్లాడకుండా రాజకీయాల గురించి మాట్లాడి, వారసత్వ విధానాలను విమర్శించిన ప్రధానమంత్రి నరేంద్రమోదీ శీతాకాల సమావేశాల ముందు జరిగిన అఖిలపక్ష సమావేశానికి కూడా హాజరు కాలేదు. అఖిలపక్ష సమావేశంలో సాగు చట్టాలతో పాటు అందుకు సంబంధించి అనేక అంశాలు ప్రస్తావనకు వస్తాయని ఆయనకు తెలుసు. సాగుచట్టాలపై అఖిలపక్ష సమావేశంలో తన వైఖరిని వివరించేందుకు ఇష్టపడని వ్యక్తి పార్లమెంట్‌లో వివరించే అవకాశం లేదని అందరికీ తెలుసు. ఈ చట్టాలపై చర్చ జరిగితే అనేక అంశాలు ప్రస్తావనకు వస్తాయి. నిరసన ప్రదర్శనల్లో పాల్గొని మరణించిన 750 మంది రైతుల విషయమే కాదు, మద్దతుధరకు చట్టబద్ధత, లఖీంపూర్ ఖేరీ ఘటన మొదలైన వాటి గురించి ప్రభుత్వాన్ని నిలదీయాలని ప్రతిపక్షాలు భావిస్తున్నాయి. వాటికి జవాబులు ఇచ్చేందుకు ప్రభుత్వం ఎందుకు వెనుకాడాలి? సాగుచట్టాల ఉపసంహరణ ఘనతను పొందడానికి, తాము రైతులకు అనుకూలంగా నిర్ణయాలు తీసుకోవడానికి సిద్ధమని సభాముఖంగా చెప్పేందుకు కూడా ప్రభుత్వం ఎందుకు ముందుకు రావడం లేదో అర్థం కావడం లేదు. ఈ చట్టాలను వెనక్కు తీసుకున్న తర్వాత ప్రభుత్వం ఒక రకంగా ఆత్మరక్షణలో పడినట్లు అర్థమవుతోంది. మన రాజకీయ పార్టీల్లో ఒక విచిత్రమైన వ్యవహార శైలి కనపడుతుంది. అధికారంలో ఉన్నప్పుడు ప్రతిపక్షాలకు పార్లమెంటరీ ప్రమాణాలు, రాజ్యాంగ పవిత్రత గురించి గుర్తు చేసేవారు తాము ప్రతిపక్షంలో ఉన్నప్పుడు ఏ విధంగా ప్రవర్తించారో పెద్దగా గుర్తుండదు. బిజెపి సభ్యులు సంస్కారవంతంగా, సభా మర్యాదలకు అనుగుణంగా ప్రవర్తించారని చెప్పడానికి తార్కాణాలు కూడా పెద్దగా కనపడవు. మొత్తం 15వ లోక్‌సభ అంతా బిజెపి వైఖరి మూలంగా కొట్టుకుపోయింది. బిజెపి ప్రతిపక్షంగా ఉన్నప్పుడే పార్లమెంట్ ఉత్పాదకత విపరీతంగా తగ్గిపోయిందని చెప్పడానికి గణాంక వివరాలు ఉన్నాయి. పిఆర్ఎస్ లెజిస్లేటివ్ రీసెర్చ్ ప్రకారం 2009లో 93 శాతం ఉన్న లోక్‌సభ ఉత్పాదకత, 2013 నాటికి 46 శాతం పడిపోయింది. పార్లమెంట్‌ను రోజుల తరబడి స్తంభింప చేయడం కూడా ప్రజాస్వామ్యంలో భాగమని గతంలో ప్రతిపక్ష నాయకులుగా ఉన్న అరుణ్ జైట్లీ, సుష్మాస్వరాజ్ పలుసార్లు ప్రకటించారు. అంతెందుకు? గత ఏప్రిల్ లో ఒడిశా అసెంబ్లీలో లోకాయుక్త సవరణ బిల్లును ఎటువంటి చర్చ లేకుండా నిమిషాల్లోనే ఆమోదించినందుకు బిజెపి సభ్యులు స్పీకర్ పోడియం వైపు చెప్పులు, ఇయర్‌ఫోన్స్, పెన్నులు, కాగితాలు విసిరేశారు. విచిత్రమేమంటే వర్షాకాల సమావేశాల్లో రాజ్యసభ వెల్‌లోకి దూసుకువచ్చి హంగామా సృష్టించారని, కాగితాలు చించి గాలిలో విసిరేశారని 12 మంది ప్రతిపక్ష సభ్యులను సస్పెండ్ చేయడం ఆశ్చర్యకరం. పైగా వారు క్షమాపణ చెబితే తిరిగి రానిస్తామని పార్లమెంటరీ వ్యవహారాల మంత్రి ప్రకటించారు. నిజానికి చర్చలు లేకుండా బిల్లులను ఆమోదించినందుకు, ద్రవ్యోల్బణం, పెగాసస్ నిఘా వంటి అంశాలపై చర్చకు డిమాండ్ చేసినా ఒప్పుకోనందుకు ప్రతిపక్షాలు హంగామా సృష్టించాల్సి వచ్చింది. అందువల్ల జరిగిన హంగామాకు ప్రతిపక్షాలు ఎంత కారణమో ప్రభుత్వం కూడా అంతే కారణం. సాగుచట్టాలు తెచ్చినందుకు రైతులకు క్షమాపణ చెప్పిన ప్రధానమంత్రి నరేంద్రమోదీ అవే చట్టాలను చర్చ లేకుండా ఆమోదింపచేసినందుకు పార్లమెంట్‌కు ఏం జవాబు ఇవ్వగలరు? ఆ జవాబు దారీ విధానం లేనందువల్లే ఇవాళ చట్టసభల్లో అనారోగ్యకరమైన వాతావరణం గోచరమవుతోంది. నిజానికి పార్లమెంట్‌లో ఏ చర్చకైనా సిద్ధమని ప్రధానమంత్రి వంటి నేతలు పైకి చెబుతారు కానీ, చర్చలు జరిగితే అనేక అంశాలపై ఇబ్బందికరమైన సమాధానాలు ఇవ్వవలసి వస్తుందని వారికి తెలియనిది కాదు. మరో రెండు నెలల్లో ఉత్తరప్రదేశ్, పంజాబ్ తదితర రాష్ట్రాలలో ఎన్నికలు జరుగుతున్న సమయంలో పార్లమెంట్ నుంచి తమకు వ్యతిరేక సంకేతాలు వెళ్లడం కూడా వారికి ఇష్టం ఉండదు. అందుకే చర్చలు జరగకుండా చూడడానికే వారు రకరకాల వ్యూహాలు అవలంబిస్తున్నారని అనుకోవడానికి ఆస్కారం ఉన్నది. అందులో భాగమే ప్రతిపక్షాలను రెచ్చగొట్టడం. గత సమావేశాల్లో చర్చలు లేకుండా బిల్లులు ఆమోదించి, ప్రతిపక్షాలు చేసిన అన్ని డిమాండ్లను పట్టించుకోకుండా వారిని రెచ్చగొట్టారు. ప్రతిపక్షాలు ఈ ఉచ్చులో పడి బీభత్సం సృష్టించి నేరస్థులుగా ముద్రపడ్డాయి. ఈ సమావేశాల్లో అదే సాకుగా చూపించి 12 మందిని సస్పెండ్ చేశారు. ఇది మరో రెచ్చగొట్టుడు నిర్ణయం. దీనివల్ల ప్రతిపక్షాలు మరింత రెచ్చిపోయి గందరగోళం సృష్టిస్తే, వారిని బయటకు పంపి, తమకు కావల్సిన బిల్లులను ఆమోదింపచేసుకుని ఉభయ సభలను వాయిదా వేసుకునే సౌలభ్యం ఉంటుందని బిజెపి నేతలకు తెలుసు. 245 మంది సభ్యులు ఉన్న రాజ్యసభలో ఎన్డీఏకు 118 మంది సభ్యుల మద్దతు మాత్రమే ఉన్నది. సభలో ఆరు ఖాళీలు ఉన్నాయి. అయితే ప్రతిపక్షాలు, ఇన్నాళ్లు తటస్థంగా ఉంటూ అవసరమైనప్పుడు ఎన్డీఏకు మద్దతునిస్తున్న వారు కలిస్తే కీలక బిల్లుల ఆమోదం కష్టమవుతుంది. అందుకే రాజ్యసభ నుంచి 12 మందిని వ్యూహాత్మకంగా సస్పెండ్ చేశారనే అభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి. కొద్దినెలలుగా కనపడుతున్న మరో అత్యంత కీలక పరిణామం-పార్లమెంటు ప్రధానంగా ఒక అస్వతంత్ర సంస్థగా మారడం. పైకి సభాపతులు స్వతంత్రంగా నిర్ణయాలు తీసుకున్నట్లు కనపడినా వారి నిర్ణయాల వెనుక ప్రభుత్వముద్ర స్పష్టంగా కనపడుతున్నది. సభలో చర్చలు అనుమతించడం, సభ్యులను సస్పెండ్ చేయడం మొదలైన అంశాలపైనే కాక, పార్లమెంట్‌లో ఏ ఉన్నతాధికారిని నియమించాలి, మీడియా రాకపోకల్ని ఏ విధంగా పరిమితం చేయాలి, సెంట్రల్ హాలులో ఆంక్షలు ఎలా విధించాలి అన్న నిర్ణయాల వెనుక ఎవరున్నారో అర్థం చేసుకోవడం అంత కష్టం కాదు. గత కొద్ది సంవత్సరాలుగా లోక్‌సభ ప్రెస్ గ్యాలరీ కమిటీని నియమించలేదు. సెంట్రల్ హాలు అక్రిడిటేషన్ సమీక్షకు కమిటీని నియమించి కూడా ఆ కమిటీ చేసిన సిఫారసులపై చర్యలు తీసుకోలేదు. ఇక కరోనా మొదలైనప్పటి నుంచీ ఆ పేరుతో మీడియా రాకపోకల్ని పరిమితం చేశారు. ఇప్పుడు సభ్యులను ఎలాంటి ఆంక్షలు లేకుండా రానిస్తున్నప్పటికీ మీడియాపై ఆంక్షలు మాత్రం కొనసాగిస్తున్నారు. సీనియర్ జర్నలిస్టులను సెంట్రల్ హాలులోకి అనుమతించడం అటుంచి, గ్యాలరీలోకి కూడా పరిమిత స్థాయిలోనే లాటరీ తీసి అనుమతిస్తున్నారు. ఏడాదిన్నరగా మెజారిటీ మీడియాను పార్లమెంట్ లోకి స్వేచ్ఛగా అనుమతించకుండా, పార్లమెంటేరియన్లను కలుసుకోకుండా ఆంక్షలు విధించడం ప్రమాదకరమయిన పరిణామమని లోక్‌సభలో కాంగ్రెస్ నేత అధీర్ రంజన్ చౌదరి ఇటీవల స్పీకర్ ఓం బిర్లాకు లేఖ రాశారు. పార్లమెంట్‌లో కీలక అంశాలపై చర్చ ఉండదు. స్థాయీ సంఘాలకు సంయుక్త పార్లమెంటరీ కమిటీలకు బిల్లులు నివేదించడం అన్న ప్రస్తావనలు విని చాలా కాలమైంది. ప్రభుత్వం ఒక నిర్ణయం ఎందుకు తీసుకుంటున్నదో, ఎందుకు వెనక్కు తీసుకుంటున్నదో తెలిసే అవకాశం లేదు. మీడియాను దూరం పెట్టడం అనేది ఒక సాధారణ విషయంగా మారింది. మనం ఏ సమాజంలో ఉన్నాం?

# పాట విశ్వరూపం గేయ చతుర్ముఖుడు

చీకటిని చీల్చిన వెన్నెల... వెండితెర సిరివెన్నెల...
రాగతాళాల వన్నెల వెన్నెల... పాటకోసం పుట్టినోడు....
పాటల పాలు తాగి పెరిగినోడు... బతుకంతా పాటైనోడు....
సీతారామశాస్త్రి పాటల వేదం... పాట విశ్వరూపం...

జూలూరు గౌరీశంకర్

గేయ చతుర్ముఖుడు
ప్రతి తెలుగు గుండెపై పాటనే తన సంతకంగా చేసి
నిండు నూరేళ్ళు పాటగా మనతోనే ఉండబోతానని
నిన్న వరకూ తన శ్వాసనే మనకాశగా చూపిన
గేయ చతుర్ముఖుడు అందని దూరాలకు వెళ్ళిపోయిన వేళ ఏమని పాడను
పాటరాజహంస కనరాని దూరాలకెగిరిపోయిన వేళ
ఏ పాట రాసినా ఏడిపించావు
ఉప్పొంగిన హృదయం కురిసిన ఆనందబాష్పాలతోనో



కలతపడ్డ మనసు రూపమై కన్నీటి వరదగానో
పాటకు ప్రాణం పోసి
మాటకు కొత్త ఊపిరులూది
పదంపదంలో తొణికిసలాడే జీవితసత్యం
లోకం పోకడనతి నిశితంగా చూసే నైజం
తెలుగు పాటకు రెండు కళ్ళుగా చేశావు
ఎవ్వరైనా బ్రతుకుబాటలో చవిచూడక తప్పని
సుఖదుఃఖాల జాడలను నీ మనసు అద్దంలో చూపించినట్టుగా
పాటలెన్నో మాకు అందించినావు
నీ పాటనూ నువ్వే రాసుకున్నావు
మౌనరాగాలు సైతం మాట్లాడుకున్నట్టు
ఈ వేళలో నీవు ఏంచేస్తువుంటావోనని
వలపుగీతమే రాసినా
సామజవరగమన అని చిలిపి గేయాన్ని చేసినా
నీకు మాత్రమే చెందు పాట నేదారినైనా
నడిపించి మురిపించు నైపుణ్య కలిమి
ఎక్కడని వెదకను విషాదమే నీ ఉనికైన వేళ
పాట నీ ఆత్మగా చేసుకున్నోడివి
ఎక్కడున్నా ఈ పాట నిను చేరుకుంటుంది
విశ్వమే ఇది మా మాటగా నీకు చెబుతుంది

## ప్రమాదం జరిగితే గానీ పట్టించుకోరా..?



కోరుట్ల, డిసెంబర్ 01 ( ప్రజాపాలన ప్రతినిధి): జగిత్యాల జిల్లా కోరుట్ల మండలం మాదాపూర్ వెళ్లే రహదారిలో గత పది రోజుల కింద కల్వర్ట్ కూలి పెద్ద గుంత ఏర్పడి రాక పోకలు తీవ్ర ఇబ్బంది ఏర్పడింది సంబంధిత అధికారులు మరియు నాయకులు చూసీచూడనట్లు వదిలేయడం తో వాహనదారులకు తీవ్ర ఇబ్బందులు కలుగుతున్నాయి .మార్గమధ్యంలో ఉండడం వలన ద్విచక్ర వాహనదారులకు ముప్పు ఉందని తెలుసుకున్న యువత ఏదో ఒక చిన్న ప్రయత్నంగా ఆ గుంత చుట్టూ కనబడేలా ఏర్పాటు చేశారు కానీ రాత్రి సమయంలో దూరం నుంచి వచ్చే వాహనాదారులకు దగ్గరగా వచ్చేదాకా కనబడాక ప్రమాదం జరిగే అవకాశం వుంది అధికారులు మాత్రం పది రోజుల నుంచి ఇప్పటివరకు ఎలాంటి పట్టింపు లేకుండా వ్యవహరించడం జరుగుతుంది ఏదైనా పెద్ద ప్రమాదం జరిగిన తర్వాత అధికారులు మరియు నాయకులు స్పందిస్తార అని ప్రయాణికులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.

## శ్రీ వైష్ణవి డిగ్రీ కళాశాలలో ఎయిడ్స్ పై విద్యార్థులకు అవగాహన సదస్సు



జగిత్యాల, డిసెంబర్ 01( ప్రజాపాలన ప్రతినిధి): జిల్లా కేంద్రంలోని శ్రీ వైష్ణవి డిగ్రీ కళాశాలలో ప్రపంచ ఎయిడ్స్ దినోత్సవం పురస్కరించుకొని ఎన్ ఎస్ ఎస్ మరియు కళాశాల క్యాట్ టీం ఆధ్వర్యంలో ముఖ్య అతిథిగా హాజరైన డా. తాటిపాముల సురేష్ పాల్గొన్నారు. ఎయిడ్స్ పై అవగాహన సదస్సు లో మరియు విద్యార్థులచే మెగా రక్తదాన శిబిరం నిర్వహించారు. ఈ సందర్భంగా డా. సురేష్ విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ ఎయిడ్స్ పై అవగాహన కలిగిస్తూ ఎయిడ్స్ అత్యంత ప్రమాదకరమైన వ్యాధి అని దానికి మందు లేదని విద్యార్థులు ఎయిడ్స్ పై అవగాహన పెంచుకొని ఇతరులకు అవగాహన కలిగించాలని అన్నారు. ఈనాడు యువత డ్రగ్స్ కు బానిసలుగా మారడం వాటి వినియోగంలో సిరంజీలను స్టెరిలైజ్ చేయకపోవడంతో కూడా ఎయిడ్స్ కు దారితీస్తుందని అన్నారు. ఆనంతరం రక్త దానం చేసిన విద్యార్థులను అభినందించారు. ఈ కార్యక్రమంలో కళాశాల కరస్పాండెంట్ చెట్టపల్లి సుధాకర్ తోపాటు పలువురు ఉన్నారు.

## ఏఐకెఎస్ జిల్లా సహాయ కార్యదర్శి గా జక్కుల రామారావు



బోనకల్, డిసెంబర్ 1 ప్రజా పాలన ప్రతినిధి: మండల కేంద్రంలో జరిగిన ఏ ఐ కె ఎస్ జిల్లా ఇరవై మహాసభల్లో బోనకల్ మండలం గోవింద పురం (ఎల్) గ్రామానికి చెందిన జక్కుల రామారావు మరోసారి జిల్లా సహాయ కార్యదర్శి గా ఎన్నికయ్యారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన మూడు నెలలకే నాగార్జునసాగర్ జలాలను మండలంలోని పలు గ్రామాలకు విడుదల చేయకుండా ఆంధ్ర ప్రాంతానికి తీసుకు వెళ్తున్నప్పుడు రైతులతో కలిసి పోరాటం చేసిన రామారావు అరెస్టయి పదకొండు రోజులపాటు జైలు జీవితం గడిపారు. అదే తెలంగాణా రాష్ట్రంలో మొదటి సంకెళ్ళుగా అప్పట్లో రాష్ట్రంలో సంచలనాన్ని సృష్టించింది. మండలంలోని లక్ష్మీపురం, గోవిందాపురం, ఆల్లపాడు, మోటమర్రి తదితర గ్రామాల్లో మొక్కజొన్న, మిర్చి నకిలీ విత్తనాల వల్ల నష్టపోయిన రైతులను ఆదుకోవడానికి అలుపెరగని పోరాటం చేసి రైతులకు నష్టపరిహారం అందించేందుకు కృషి చేశారు. ప్రధానమంత్రి ఫసల్ బీమా యోజన విషయంలో రైతులకు అందాల్సిన నష్టపరిహారం కై హైదరాబాదులో జరిగిన పోరాటంలో పాల్గొని సఫలీకృతుడయ్యాడు. సుబాబు రైతులకు ధరల పెంచాలన్న ముఖ్య ఉద్దేశం తో సాగిన రెండు రోజుల పోరాటం తో పాటు ఐ టి సి లో జరిగిన చర్చల్లో పాల్గొని సుబాబుల్ రైతులకు న్యాయం చేకూరేలా చేశాడు. రామారావు ఎన్నికతో మండలంలోని రైతు నాయకులు, రైతులు, వివిధ పార్టీల నాయకులు హర్షాన్ని వ్యక్తం చేశారు. నన్ను ఏ ఐ కె ఎస్ జిల్లా సహాయ కార్యదర్శిగా నియమించినందుకు సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు తోట రామాంజనేయులు, మండల కార్యదర్శి ఆనందరావు, జిల్లా సమితి సభ్యులు తూము రోషన్ కుమార్, ఏ ఐ కే ఎస్ నాయకులు పారుపల్లి నరసింహారావు, ఏలూరు పూర్ణచంద్రరావు గ్రామ శాఖ నాయకులు రామారావుకు అభినందనలు తెలియజేశారు. రైతుల పక్షాన పోరాడటానికి అనునిత్యం అందుబాటులో ఉంటానని రామారావు ఈ సందర్భంగా తెలియజేశారు.

## ఘనంగా అయ్యప్ప స్వామీ మహ పడిపూజ



మేడిపల్లి డిసెంబర్ 1 (ప్రజాపాలన ప్రతినిధి) :రామంతాపూర్ డివిజన్ మాజీ కార్పొరేటర్ గంథం జ్యోత్స్న నాగేశ్వరరావు అధ్వర్యంలో వారి స్వగృహం నందు ఘనంగా అయ్యప్పస్వామి మహ పడిపూజ కార్యక్రమాన్ని నిర్వహించారు. అయ్యప్పస్వామి మహా పడిపూజ కార్యక్రమంలో నగర మాజీ మేయర్ బొంతు రాంమోహన్, చర్లపల్లి కార్పొరేటర్ బొంతు శ్రీదేవీ, ఉప్పల శ్రీనివాస్ గుప్తా (టీ.ఎస్.టి.డి.సి).కటేపల్లి జనార్ధన్ రెడ్డి రెడ్డి( ఎమ్మెల్సీ).కాంగ్రెస్ సినియర్ నాయకులు రాగిడి లక్ష్మా రెడ్డి, చిల్కానగరర్ కార్పొరేటర్ బన్నాల గీతా ప్రవీణ్,మాజీ కార్పొరేటర్ గొల్లూరి అంజన్న, చిల్కానగర్ మాజీ కార్పొరేటర్ సరస్వతి సదానంద్, ఉప్పల్ నియోజకవర్గ తెరాస నాయకులు, అయ్యప్ప భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని అయ్యప్ప స్వామికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం తీర్థప్రసాదాలు తోపాటు అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు.

## శిథిలావస్థలో ప్రభుత్వ జూనియర్ కళాశాల భవనం



మంచిర్యాల బ్యూరో, డిసెంబర్01, ప్రజాపాలన :శితిలావస్థలో ప్రభుత్వ జూనియర్ కళాశాల భవనం ఉందని , నూతన భవనానికి స్థానిక ఎమ్మెల్యే నిధులు విడుదల చేయాలని కళాశాలను సందర్శించిన ఎస్ఎఫ్ఐ విద్యార్థి సంఘం జిల్లా కార్యదర్శి దుంపల రంజిత్ కుమార్ డిమాండ్ చేశారు. బుధవారంభారత విద్యార్థి ఫెడరేషన్ విద్యార్థి సంఘం ఆధ్వర్యంలో లక్షెట్టి పేట మండల కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలను సందర్శించి, విద్యార్థుల సమస్యలను తెలుసుకోవడం జరిగింది. ఈ సందర్బంగా ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి దుంపల రంజిత్ కుమార్ మాట్లాడుతూ..ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ప్రస్తుతం విద్యార్థుల సంఖ్య పెరుగుతున్న నేపథ్యంలో పేద విద్యార్థులు చదువుకునే ప్రభుత్వ కళాశాలలో కనీస సౌకర్యాలు లేక విద్యార్థులు ఇబ్బందులు పడుతున్నారని అన్నారు. ప్రదానంగా కళాశాల భవనం పూర్తిగా శితిలావస్థలో చేరుకుందని ,.దింతో తరగతి గదుల్లో స్లాబ్ పై పెచ్చులు ఉడిపోవడంతో విద్యార్థులు వేరే గదుల్లో కూర్చుంటున్నారని అన్నారు. ప్రస్తుతం ఒకేషనల్ చదువుకునే విద్యార్థులకు ఈటీ,ఎలక్ట్రానిక్ ప్రాక్టికల్ చేయించే పరికరాలు పనిచేయడం లేదన్నారు. ఈ కార్యక్రమంలో రాకేష్, అవినాష్, విష్ణు, తరుణ్, అఖిల్, మనోహర్, అజయ్ తదితరులు పాల్గొన్నారు..

## ఓటు నమోదు చేసుకోవాలి: జిల్లా అదనపు కలెక్టర్ మోతిలాల్




వికారాబాద్ బ్యూరో 01 డిసెంబర్ ప్రజాపాలన : ప్రత్యేక ఓటర్ల నమోదు, సవరణ కార్యక్రమంలో భాగంగా 18 సంవత్సరాలు నిండిన యువతీ యువకులు అందరు తమ పేర్లు ఓటర్ల జాబితాలో నమోదు చేసుకోవాలని జిల్లా అదనపు కలెక్టర్ మోతిలాల్ సూచించారు. బుధవారం ఎస్ఎపి డిగ్రీ కళాశాలలో నిర్వహించిన ఓటర్ అవగాహన సదస్సు లో జిల్లా అదనపు కలెక్టర్ మోతిలాల్ తెలిపారు. గరుడ యాప్ ను వినియోగించుకొని ఇట్టి పనులు సులువుగా చేసుకోవచ్చన్నారు. ఈ సందర్బంగా జిల్లా ఎన్నికల స్వీప్ నోడల్ అధికారి కోటాజీ మాట్లాడుతూ, విద్యార్థులు ఓటురుగా నమోదు చేసుకోవడానికి స్థానిక బి ఎల్ వొ ల వద్ద దరఖాస్తు చేసుకువాలని తెలిపారు. కొత్త ఓటర్ గా నమోదు చేసుకోవడానికి ఫారం - 6, అలాగే ఓటురు జాబితాలో చనిపోయిన వారి పేరు తొలగించడానికి ఫారం -7 వినియోగించాలన్నారు. విద్యార్థులు గరుడ యాప్ ద్వారా సులువుగా ఓటురుగా నమోద కావచ్చని, అందరు ఈ యాప్ ను డౌన్లోడ్ చేసుకోవాలని వినియోగించుకొనాలని సూచించారు.

## అంతర్జాతీయ ఎయిడ్స్ దినోత్సవ సందర్భంగా మానవహారం



ఎర్రుపాలెం డిసెంబర్ 1 ప్రజా పాలన ప్రతినిధి: మండలంలోని బనిగండ్లపాడు గ్రామంలో బుధవారం డిసెంబర్ 1 అంతర్జాతీయ ఎయిడ్స్ దినోత్సవం సందర్భంగా బనిగండ్లపాడు వైద్యసిబ్బంది మరియు గవర్నమెంట్ జూనియర్ కాలేజి విద్యార్థులు, సిబ్బంది ఆధ్వర్యంలో బనిగండ్లపాడు గ్రామంలో ఎయిడ్స్ వ్యాధిపై అవగాహన,ర్యాలీ మానవహారం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో వైద్యాధికారి డాక్టర్ రాజు మాట్లాడుతూ ఎయిడ్స్ వ్యాధి పై అందరూ అవగాహన కలిగి ఉండాలని, ఎయిడ్స్ వ్యాధికి నివారణ ఒక్కటే మార్గమని ఈ వ్యాధి ఆసురక్షిత లైంగిక సంబంధాలు,రక్తమార్పిడి ద్వారా వచ్చే అవకాశాలు ఎక్కువగా ఉంటాయని ప్రతి ఒక్కరూ తమ భాగస్వాములతోనే సంబంధాలు కలిగిఉండాలని,లేక పోతే సురక్షిత పద్దతికోసం కండోమ్ తప్పనిసరిగా వాడాలని అప్పుడే ఈ వ్యాధి ఒకరినుంచి మరొకరికి సోకకుండా నిరోధించ వచ్చని వ్యాధి సోకినవారు క్రమం తప్పకుండా మందులు తీసుకుంటూ పౌష్టికాహారం తీసుకుంటే ఎక్కువకాలం జీవించవచ్చని వివరించారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ రమణారెడ్డి,రామారావు,సూపర్ వైజర్ కె.వెంకటేశ్వరావు,స్టాఫ్ నర్స్ రోజా,హెల్త్ అసిస్టెంట్ శాయిరెడ్డి, రూరల్ వెల్ఫేర్ సొసైటీ సభ్యులు అనూష,శ్రీనివాసరావు, పుల్లారెడ్డి,కాలేజి విద్యార్థులు,మరియు వైద్యసిబ్బంది పాల్గొన్నారు.

## మాంకాళి రామకృష్ణ తిలక్ సతీష్ ఆర్థిక సాయం



మధిర ప్రజాపాలన ప్రతినిధి 1డిసెంబర్ఇటీవల కురిసిన వర్షాలకు కూలిన తిరుపతిరావు ఇంటి పునర్నిర్మాణంలో సహాయం అందజేసిన శ్రీ ధ్యాన చక్ర ఫీలింగ్ పీఠం వ్యవస్థాపక అధ్యక్షులు మహంకాళి రామకృష్ణ తిలక్ ,సతీష్లిసిమెంట్ పోల్స్ మరియు 5 సిమెంట్ రేకులు సుమారుగా 4 వేల రూపాయల విలువ చేసే సిమెంట్ రేకులు %డ% పోల్స్ నిరుపేద కుటుంబానికి అందజేతలినిరుపేద కుటుంబాన్ని ఆదుకోవాలని దాతలకు అధికారులకు విన్నపంలి శ్రీ ధ్యాన చక్ర ఫీలింగ్ పీఠం వ్యవస్థాపక అధ్యక్షులు మహంకాళి రామకృష్ణ తిలక్ సోషల్ మీడియాలో వచ్చిన పోస్టు, యస్ సి కాలనీకి చెందిన నిరుపేద గద్దల తిరుపతిరావు ఇల్లు ఇటీవల కురిసిన వర్షాలకు కూలినది ఆ ఇంటి పునర్నిర్మాణ సహాయంలో భాగంగా తమ వంతు సాయంగా లిసుమారు 4000 రూపాయలు విలువచేసే 5 సిమెంట్ రేకులు మరియు సిమెంటు గద్దలతిరపతిరావు కుమారుడు కు అందించారులి చేసిన సహాయానికి కృతజ్ఞతలు తెలియజేసిన తిరుపతిరావు కుటుంబసభ్యులు. శ్రీ ధ్యాన చక్ర ఫీలింగ్ పీఠం వ్యవస్థాపక అధ్యక్షులు మహంకాళి రామకృష్ణ తిలక్ మధిర మరియు పరిసర ప్రాంత ప్రజలకు విశిష్ట సేవలు అందిస్తున్నారు.లిప్రతి నెల నందిగామ మండలం మాగల్లు గ్రామంలో ఉన్న ముస్లిం వృద్ధాశ్రమంనకు మరియు డాక్టర్ వసంతమ్మ మానసిక వికలాంగుల సేవాసదనంనకు ప్రతి నెల బియ్యం 25 కేజీల చొప్పున యాభై కిలోల బియ్యం అందజేస్తూ, పెద విద్యార్థులకు పేదవాళ్లకు , వృద్ధులకు పలు రూపేనా సహాయ సహకారాలు అందిస్తూ గొప్ప మానవతాది. ఈ నెలలో రాయపట్నం గ్రామంలో వృద్ధురాలికి 25 కేజీలు బియ్యం, నిత్యావసర సరుకులు అందించారు. మధిర ఎస్సీ కాలనీకి చెందిన నవీన్ అకాల మరణం పాలు కాగా మట్టి ఖర్చులు నిమిత్తం వికాస తరంగిణి మధిర శాఖ అధ్యక్షులు కుంచుం కృష్ణారావు గారి సూచన మేరకు మట్టి ఖర్చులు నిమిత్తం 1500 రూపాయలు దానం చేశారు. ఇల్లు కూలిన నిరాశ్రయులైన తిరుపతిరావు కుటుంబమునకు ఈరోజు నాలుగు వేల రూపాయల విలువగల ఇంటి సామగ్రిని అందించి మరోకమారు దాతృత్వం చాట్టుకున్నారులి. ఆయన చేసే పలు సేవా కార్యక్రమాలను గుర్తించి లిభారత సేవా పురస్కారం అందించనున్నారులి ఈ సందర్భంగా లిపలువురు ప్రముఖులు శ్రీ ధ్యాన చక్ర హీలింగ్ పీఠం అధ్యక్షులు మహంకాళి రామకృష్ణ తిలక్ ని ప్రత్యేక ప్రజలు రాజకీయ నాయకులు ప్రముఖులు అభినందనలు తెలియజేశారు.

## భీమా నగదు అందజేత



ఎర్రుపాలెం డిసెంబర్ 1 ప్రజా పాలన ప్రతినిధి:ఎర్రుపాలెం మండల పరిధిలోని పెద్ద గోపవరం ప్రాధమిక వ్యవసాయ పరపతి సంఘంలోని సంఘ సభ్యురాలికి బుధవారం నాడు భీమా నగదును అందజేశారు. బనిగండ్లపాడు గ్రామానికి చెందిన గ్రూపు సంఘ సభ్యుడు పటాపంచల శ్రీనివాసరావు ఇటీవల అనారోగ్యం కారణంగా మృతి చెందగా సభ్యుడికి గ్రూపు ఇన్సూరెన్స్ రూ.50,000/- లను పెద గోపవరం సొసైటీ అధ్యక్షుడు శీలం అక్కిరెడ్డి చేతుల మీదుగా మృతుని భార్య ధనలక్ష్మికి అందజేశారు. ఈ కార్యక్రమంలో డీసీసీబీ బ్రాంచి మేనేజర్ మగినం వీరభద్రం, బ్యాంక్ సూపర్ వైజర్ ,సంఘ సిబ్బంది పాల్గొన్నారు.



## పెట్రోల్ పంపు ను ప్రారంభించిన జడ్పీ చైర్పర్సన్ కోవ లక్ష్మి

కాగజనగర్ డిసెంబర్ 1 ప్రజా పాలన ప్రతినిధి : కొమురం భీం ఆసిఫాబాద్ జిల్లా కాగజ్నగర్ పట్టణంలోని కాపువాడ సమీపంలో బుధవారం నూతన భారత్ పెట్రోల్ పంప్ ను ప్రముఖ కాంట్రాక్టర్ హైమద్ హుస్సేన్ స్థాపించారు ఈ సందర్భంగా జడ్పి చైర్ పర్సన్ కోవలక్ష్మి, ఎమ్మెల్యే కోనేరు కోనప్ప, ఎమ్మెల్సీ అభ్యర్థి దండే విటల్ చేతుల మీదుగా ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో జడ్పి వైస్ చైర్మన్ కోనేరు కృష్ణారావు, మార్కెట్ కమిటీ చైర్మన్ కాసం శ్రీనివాస్, జిల్లా ఎస్పీ (అడ్మిన్) వైవిఎస్ సుధీంద్ర, మున్సిపల్ చైర్మన్ సద్దాం హుస్సేన్, తదితరులు పాల్గొన్నారు.

## ఎయిడ్స్ దినోత్సవం సందర్భంగా ప్రభుత్వ డిగ్రీ కళాశాల విద్యార్థుల ర్యాలి



కాగజనగర్, డిసెంబర్ 1, ప్రజాపాలన, ప్రతినిధి : కొమురం భీం ఆసిఫాబాద్ జిల్లా కాగజ్నగర్ పట్టణంలో ఎయిడ్స్ వ్యాధి దినోత్సవాన్ని పురస్కరించుకొని బుధవారం కాగజ్నగర్ ప్రభుత్వ డిగ్రీ కళాశాల విద్యార్థులు ఎన్.ఎస్.ఎస(జాతీయ సేవా పథకం) ఆధ్వర్యంలో ప్రభుత్వ డిగ్రీ కళాశాలనుండి స్థానిక తెలంగాణ తల్లి విగ్రహం చౌరస్తా వరకు ర్యాలి నిర్వహించారు. ఈ ర్యాలిని ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ డి.లక్ష్మినరసింహం జెండా ఊపి ప్రారంభించారు. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపాల్ మాట్లాడుతు ఎయిడ్స్ వ్యాధికి నివారణ ఒక్కటే మార్గమని కావున ప్రతీ ఒక్కరు అప్రమత్తంగా ఉండి ఎయిడ్స్ పట్ల అవగాహన కలిగి ఉండాలని సూచించారు. అనంతరం విద్యార్థులు నినాదాలు చేస్తు ర్యాలి నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కళాశాల ఎన్.ఎస్.ఎస కోఆర్డినేటర్ టి.దత్తాత్రేయ, అధ్యాపకులు ఎం.రాజేశ్వర్,డి.జనార్ధన్, వి.దేవెందర్, బి.వెంకటేశం,శ్రీనివాస్,మహేశ్,కృష్ణవేణి,కావ్య,పూర్ణిమ పాల్గొన్నారు.

## మండల్ పరిషత్ కార్యాలయ ఆవరణలో రక్తదాన శిబిరం




ఇబ్రహీంపట్నం డిసెంబర్ 1ప్రజాపాలన ప్రతినిధి :ఇబ్రహీంపట్నం మండల పరిషత్తు కార్యాలయం ఆవరణలో నెహ్రూ యువ కేంద్రం, ముత్తూట్ ఫైనాన్స్ వారి సౌజన్యంతో గాంధీ ఆస్పత్రి వారు బుధవారం రక్తదాన శిబిరం నిర్వహించారు. ఈ శిభిరంలో పలు ఇంజనీరింగ్ కళాశాల విద్యార్థులు సైతం రక్తదానం చేసి ఆపద కాలంలో ఉన్న అభాగ్యలను ఆదుకునేందుకు తన వంతుగా రక్తాన్ని అందజేశామని తెలిపారు. ఈ సందర్భంగా ఎంపీడీవో మహేష్ బాబు మాట్లాడుతూ రక్తదాతే ప్రాణదాత అని యువత మీదే దేశ ప్రగతి ఆధారపడి ఉందని ని రక్తదానం లాంటి మంచి పనుల్లో పాల్గొని ఎదుటివారి ప్రాణాలు కాపాడాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎన్ కె వై యస్ డైరెక్టర్ అంచుమబ్ ప్రసాద్ దాస్, జిల్లా యూత్ ఆఫీసర్ ఐసయ్య , ఏ డి ఎం హెచ్ ఓ సోలమన్ , డిప్యూటీ డి ఎం హెచ్ ఓ డాక్టర్ జ్యోతి, ముత్తూట్ ఫైనాన్స్ కోఆర్డినేటర్ లక్ష్మీనారాయణ, ఉప్పరి గూడ పంచాయతీ కార్యదర్శి రుషిక నేత, శ్రీ ఇందు, జి ఎన్ ఐ టి , సిద్ధార్థ, గవర్నమెంట్ డిగ్రీ కాలేజ్ కళాశాలల విద్యార్థులు 65 మంది పాల్గొని రక్తదానం చేశారు అనంతరం విద్యార్థులకు సర్టిఫికెట్లు ప్రదానం చేయడం జరిగిందని అన్నారు. అనంతరం కళాశాల విద్యార్థులు అందరిని మండల పరిషత్ అభివృద్ధి అధికారి మహేష్ బాబు అభినందించారు.

### మర్పల్లి ఎంపిడిఓ కార్యాలయం ఆకస్మిక తనిఖీ: సిఈఓ జానకి రెడ్డి



వికారాబాద్ బ్యూరో 01 డిసెంబర్ ప్రజాపాలన : సాధారణ నిధి క్యాష్ బుక్ 15వ ఫైనాన్స్ ఎస్ఎఫ్సి, సిఎఫ్సి ఆర్థిక నిధుల రిజిష్టర్లను తనిఖీ చేశానని సీఈవో జానకి రెడ్డి తెలిపారు. బుధవారం మర్పల్లి మండల పరిషత్ కార్యాలయాన్ని ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మర్పల్లి మండల పరిధిలో అభివృద్ధి పనుల గురించి ఎంపిడిఓ వెంకట్ రామ్ గౌడ్ ను అడిగి పూర్తి వివరాలు తెలుసుకున్నారు. సిఈఓ కార్యాలయం సిబ్బంది ఖాళీల వివరాలు ఎంపిడిఓ ను అడుగగా ఒక నైట్ వాచ్మెన్ పదవి ఖాళీగా ఉన్నదని బదులిచ్చారు. ఒక్కడే సబార్డినేట్ ఉండడం వలన జనరల్ బాడీ సమావేశం ఏర్పాట్లకు, ఇతర కార్యాలయం అవసరాలకు తీవ్ర ఇబ్బందులు ఎదురవుతున్నాయని చెప్పారు. కొత్తగా నియామకం అయినప్పుడు మర్పల్లి మండల పరిషత్ కు కేటాయిస్తామని తెలిపారు. అన్నతరం కొంశెట్ పల్లి నర్సరీని ఎంపీడీఓ వెంకట్ రామ్ గౌడ్ సందర్శించారు. 2000 బ్యాగ్ ఫిల్లింగ్ పనులు పూర్తి అయినవని కార్యదర్శి తెలపారని ఎంపిడిఓ అన్నారు. 15000 టార్గెట్ ఈ సంవత్సరం పూర్తి చేయాలని అదేశించారు. రెండు రోజుల్లో 15 వేల బ్యాగ్ ఫిల్లింగ్ పనులు పూర్తి కావాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఎపిఓ అంజి రెడ్డి, నాయకులు రఫి, ఈసీ విఠల్ రావు, టెక్నికల్ అసిస్టెంట్ విష్ణు, వెంకటేష్, అశోక్ రెడ్డి, సీనియర్ అసిస్టెంట్ రాంరెడ్డి తదితరులు పాల్గొన్నారు.



## నూతన ఎస్ఐ కు అభినందనలు తెలిపిన బోనకల్ ఫోటో అండ్ వీడియో గ్రాఫర్స్

బోనకల్, డిసెంబరు 1 ప్రజా పాలన ప్రతినిధి: బోనకల్ నూతనంగా వచ్చిన తొలి మహిళా ఎస్సై కవిత మరియు మధిర సిఐ మురళి ని మర్యాదపూర్వకంగా కలిసి బొకే ఇచ్చి అభినందనలు తెలిపిన మండల ఫోటోస్ అండ్ వీడియో గ్రాఫర్స్ అధ్యక్షుడు మామిళ్ల నరసింహారావు మరియు ఫోటోగ్రాఫర్స్ వీడియో గ్రాఫర్స్, ఈ కార్యక్రమంలో శివాజీ, చైతన్య, రాజేష్, భరత్, శ్రీను, జానీ పాషా మదర్ సాహెబ్, ప్రభాకర్ పాల్గొన్నారు.

## దిశ బిల్లులో లోపాలు: కేంద్రం




ఢిల్లీ: ఏపీ ప్రభుత్వ పంపిన దిశ బిల్లులో కొన్ని లోపాలున్నాయని కేంద్ర సహాయ మంత్రి అజయ్ కుమార్ మిశ్రా తెలిపారు. రాజ్యసభలో వైసీపీ ఎంపీ పరిమళ నత్వానీ అడిగిన ప్రశ్నకు ఏకే మిశ్రా సమాధానం ఇచ్చారు. దిశ బిల్లుపై ఏపీని వివరణ కోరామన్నారు. ఏపీ నుంచి ఇంకా వివరణ రాలేదని ఆయన పేర్కొన్నారు. వచ్చిన తర్వాత పరిశీలించి రాష్ట్రపతి ఆమోదానికి పంపుతామని ఆయన తెలిపారు.

## మరింత బలపడిన అల్పపీడనం

అమరావతి: బంగాళాఖాతంలో ఏర్పడిన అల్పపీడనం మరింత బలపడింది. రాగల 24 గంటల్లో వాయుగుండంగా మారే అవకాశం ఉంది. ఉత్తర కోస్తాంధ్ర, ఉభయ గోదావరి జిల్లాలకు భారీ వర్షాలు పడే అవకాశాలు ఉన్నాయి. ఇటీవల రాయలసీమలో కురిసిన భారీ వర్షాలకు అపార ఆస్తి, ప్రాణ నష్టం జరిగిన విషయం తెలిసిందే. నదులు, వాగులు, వంకలు పొంగి పొర్లాయి. పలు ప్రాజెక్టులు కొట్టుకుపోయాయి. ఈ సంఘటనలు మరువక ముందే తిరిగి రాష్ట్రంలో భారీ వర్షాలు పడే అవకాశం ఉండడంతో ప్రజలు వణికిపోతున్నారు.


ప్రజాపాలన

జాతీయ తెలుగు దినపత్రిక తెలుగురాష్ట్రాల్లో విస్తృత పర్చేందుకు మా బిజినెస్ అసోసియేట్స్‌ను మీకు పరిచయం చేస్తున్నాం. దిగువ ఇవ్వబడిన బిజినెస్ అసోసియేట్స్ 'ప్రజాపాలన' జాతీయ తెలుగు దినపత్రికలో వార్తా సంబంధ విషయాల్లో,ప్రకటనలు స్వీకరించేందుకు,ప్రజాపాలన దిన పత్రిక చందా విషయమై ఎప్పుడూ మీకు అందుబాటులో ఉంటారు.

బిజినెస్ అసోసియేట్స్-టెలిఫోన్ నెంబర్లు

| | | |
|---|---|---|
| కడమంచి నారాయణ దాస్ | చేవెళ్ల | 9849526878 |
| డి. వరప్రసాద్ | తెల్లాపూర్ | 9553999990 |
| గణేష్ | బాలాపూర్ | 7993047109 |
| నరోత్తమ్‌రెడ్డి | మేడిపల్లి | 9346970159 |
| వెంకటచారి | మందమర్రి | 9440868581 |
| వెంకటస్వామి | మంచిర్యాల | 9515048103 |
| కళ్యాణ్ సి.ఎం. | కూకట్‌పల్లి | 7842672389 |
| ఎం. గైబులు | వికారాబాద్ | 9704570475 |
| జి.వి. శైలజ | శేర్లింగంపల్లి | 8919627871 |
| సత్య కిషోర్ | సిద్దిపేట | 6309723472 |
| బోడ మనోహర్ నంద | కరీంనగర్ | 9492927684 |
| బోడ మమత | జగిత్యాల | 9491127684 |
| రాజేందర్ ప్రసాద్ | ఖమ్మం | 7013953536 |
| పి.ఎన్.శ్రీనివాస్ | మధిర | 9030821362 |
| గంజిగుంట్ల వెంకన్న | పాలేరు | 9848895405 |
| ఆర్.రాజేశ్వర్ రావు | మయూర్ సెంటర్ | 9160400339 |
| మాలేడు నరేందర్ | ఖమ్మం రూరల్ | 8074550397 |
| టిఎస్.చక్రవర్తి | ఖమ్మం టౌన్ | 9948327333 |
| కోన.నరసింహారావు | మధిర రూరల్ | 9949426541 |
| ఆర్.శ్రీనివాస్ | ఎర్రుపాలెం మండలం | 8501020885 |
| బుక్య.శ్రీను | బోనకల్ | 868810293 |
| రత్నకిషోర్ నంద్రు | ఎర్రుపాలెం | 8142196692 |
| సి.మల్లేష్ | ఇబ్రహీపట్నం | 9618028334 |
| భుక్య శ్రీను | బోనకల్ | 86881020885 |
| సాయికృష్ణ | వైరా | 9951486635 |
| పి.పండు | చేవేళ్ల | 9963293635 |
| గొల్లపూడి దశరథన్ | జిల్లేడు, చౌదరిగూడ | 9951334682 |
| పుప్పాల కిరణ్ కుమార్ | రాజేంద్రనగర్ | 9666603538 |


# పార్టీ బలోపేతంపై సైనికుల్లా పనిచేయాలి



వైరా, డిసెంబరు 01, ప్రజాపాలన ప్రతినిధి: వైరా నియోజకవర్గ కేంద్రమైన వైరాలోని పరుచూరి గార్డెన్లో వైఎస్సార్ టి పి వైరా పాలేరు నియోజకవర్గాల ఇన్చార్జి లక్కినేని సుధీర్బాబు ఆధ్వర్యంలో మంగళవారం వైరా నియోజకవర్గ స్థాయి సమావేశం నిర్వహించారు . పార్టీ ఎస్సీ సెల్ రాష్ట్ర కోఆర్డినేటర్ ఇస్లావత్ రాంబాబునాయక్ అధ్యక్షతన జరిగిన ఈ సమావేశానికి కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. తొలుత దివంగత నేత మాజీ ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖరరెడ్డి విగ్రహానికి పూల మాల వేసి నాయకులు కార్యకర్తలు నివాళులర్పించారు . ఈ సందర్భంగా లక్కినేని సుధీర్బాబు మాట్లాడుతూ పార్టీ బలోపేతం కోసం ప్రతి ఒక్క కార్యకర్త నాయకులు సైనికుల్లా పనిచేయాలని పిలుపునిచ్చారు కార్యకర్తల సమస్యలను తీర్చడంలో మన పార్టీ నాయకులు ముందుండాలన్నారు పార్టీ అభివృద్ధికి శక్తివంచన లేకుండా కృషి చేయాలని ఆయన పిలుపునిచ్చారు అనంతరం వైరా కొణిజర్ల ఏన్కూరు జూలూరుపాడు కారేపల్లి మండల అధ్యక్షుల ఎన్నిక జరిగింది ఈ సందర్భంగా వైరా మండల పార్టీ అధ్యక్షులుగా ఈవీఎం ప్రసాద్ యాదవ్ కొణిజర్ల మండల అధ్యక్షునిగా చింతల శ్రీనివాస్ (వాసు) ఏన్కూరు మండల అధ్యక్షుడిగా యరమల మాధవరెడ్డి జూలూరుపాడు మండల అధ్యక్షుడిగా దుపాటి వెంకటరాజు, కారేపల్లి మండల అధ్యక్షునిగా తాళ్లూరి రాంబాబు లను పార్టీ నియమించింది ఈ సందర్భంగా వైరా పాలేరు నియోజకవర్గాల ఇన్చార్జి లక్కినేని సుధీర్ బాబు చేతుల మీదుగా ఆ నియామక ఉత్తర్వులను నూతన మండల అధ్యక్షుడు అందుకున్నారు ఈ సందర్భంగా అధ్యక్షులుగా నియమితులైన వారు మాట్లాడుతూ పార్టీ ఆదేశాలను పార్టీ అభివృద్ధికి కృషిచేస్తామన్నారు ఈకార్యక్రమంలో రాష్ట్ర కార్యవర్గసభ్యులు ఎస్వీ గౌడ్ ,షేక్ మోహినుద్దీన్, జిల్లా నాయకులు వాలురి సత్యనారాయణ, యండపల్లి వెంకయ్య, గజేంద్ర సైదులు, బి యన్ లాల్, జక్రయ్య, యాకోబు వాకదాని శ్రీనివాసరావు, ఆలస్యం సతీష్, తప్పెట అశోక్ తదితరులు పాల్గొన్నారు. స్టీరింగ్ కమిటీ సభ్యుల ఎన్నిక వైరా నియోజకవర్గ స్థాయి స్టీరింగ్ కమిటీ సభ్యుడిగా ఇస్లావత రాంబాబు నాయక్, లక్కినేని ప్రభాకర్ రెడ్డి , వాకదాని శ్రీనివాస్ యాదవ్ , నామా వినోద్, షేక్ కరీమ్ లను సభ్యులుగా నియమించారు.

## ఘనంగా ప్రపంచ ఎయిడ్స్ డేఎయిడ్స్ అంతం మన అందరి పంతం:అసమానతలను, ఎయిడ్స్ మహమ్మారులను అంతం చేద్దాం




మధిర డిసెంబర్ 1 ప్రజాపాలన ప్రతినిధి : మధిర టౌన్ లోని ప్రభుత్వ వైద్యశాల నందు పిహెచ్సి దెందుకూరు పిహెచ్సి మాటూరుపేట మరియు సివిల్ హాస్పిటల్ వైద్య అధికారులు డాక్టర్ అనిల్ కుమార్ సీనియర్ గైనకాలజీ స్పెషలిస్ట్ డాక్టర్ మనోరమ మేడం పిహెచ్సి దెందు కురు వైద్య అధికారి డా శశిధర్ పిహెచ్సి మాటూరు పేట వైద్యఅదికారి డాక్టర్ వెంకటేష్ పిల్లల డాక్టర్ శ్రీనివాస్ డా పుష్పలత ఆధ్వర్యలో జిల్లా వైద్య ఆరోగ్య శాఖ మరియు జిల్లా ఎయిడ్స్ నివారణ సంస్థ ఆదేశాల మేరకు అవగాహన ర్యాలీ మరియు శిభిరాలు నిర్వహించడం జరిగింది. దీని లో భాగంగా చిత్ర పటాలు కరపత్రాలు ఫ్లిప్ ఛార్ట్స్ ద్వారా మెయిన్ రోడ్డు లో ఉన్న దుకాణాదారులకు పంచి సంపూర్ణ అవగాహన చేసినారు. ఈ సందర్భంగా డా మనోరమ డా శ్రీనివాస్ మాట్లాడుతూ ఎయిడ్స్ ను అంత మొందిద్దాం, అసమానత లు మరియు మహమ్మారిని రూపు మాపుధా%శీ% అని ప్రతిఒక్కరు ఎయిడ్స్ గురించి తెలుసుకొని ఎయిడ్స్ రహిత సమాజం కోసం కృషి చేయాలని సూచించారు. అదే విధంగా ఈ కార్యక్రమంలో క్లైన్లీ స్వచ్చందా సంస్థ డైరెక్టర్ వి అనూష రెడ్డి పాల్గొని హెచ్ఐవి /ఎయిడ్స్ అవగాహనా నిమిత్తం 5 వేల కరపత్రలు ముద్రించి వివిధ గ్రామాలు ను%శీ%డి వచ్చిన పారామెడికల్ సిబ్బంది కి అందజేసినారు. ఈ కార్యక్రమం లో %జఎజ% హెడ్ నర్స్ మనోరమ పిహెచ్సి దెందుకు రు హెచ్స్ ఆశ మిత్ర లంకా కొండయ్య పిహెచ్సి మాటూరు పేట హెచ్స్ వి భాస్కర్ రావు పీపీ యూనిట్ సిబ్బంది పిహెచ్సి ల యెక్క పారా మెడికల్ సిబ్బంది ఐసీటీసీ లింక్ వర్క్ లూ సుశీల ఆరోగ్య మిత్రులూ 108, మరియు 104సిబ్బంది 102సిబ్బంది స్టాఫ్ నర్స్ లూ ఫార్మా సిస్ట్ %హ్% లూ పాల్గొన్నారు.ఎయిడ్స్ %ఎ×ఎ% రహిత సమాజం కోసం కృషి చేద్దాంఆజాద్ అమృత్ మహోత్సవం కార్యక్రమంలో భాగంగాప్రపంచ ఎయిడ్స్ దినోత్సవాన్ని పురస్కరించుకొని ఈరోజు %వీజీ% ప్రభుత్వ రెసిడెన్షియల్ జూనియర్ కళాశాల కృష్ణాపురం నందు మాటూరు పేట పీహెచ్సీ వైద్యాధికారి డాక్టర్ వెంకటేష్ ఆధ్వర్యంలో%ఎ×ఎ%, ఎయిడ్స్ పై ఆరోగ్య అవగాహన కార్యక్రమం నిర్వహించి విద్యార్థులలో వైరస్ లక్షణాలు, సంక్రమించే విధానం గురించి తెలియ పరుస్తూ విద్యార్థులు ఆరోగ్యంగా ఉంటూ,, ప్రతిరోజు ఫిట్నెస్ ఎక్సర్సైజులు చేస్తూ ఇమ్యూనిటీని పెంచుకోవాలని, అలానే %ఎశీజఱఎ% నివారణ కొరకు మాస్క్ ధరించాలని తెలియపరిచారు. ఈ ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ గురవయ్య, వైస్ ప్రిన్సిపాల్ సాగర్ , ఆరోగ్య పర్యవేక్షకులు భాస్కర్ రావు ,లంక కొండయ్య, స్టాఫ్ నర్స్ శ్రీలత ,బాజీ, ఆశ కార్యకర్త సునీత పాల్గొన్నారు.

## అంగరంగ వైభవంగా నిర్వహించిన శ్రీ స్వామి అయ్యప్ప ఆరట్టు ఉత్సవ కార్యక్రమం



మధిర డిసెంబర్ 1 ప్రజాపాలన ప్రతినిధి : మధిర మున్సిపాలిటీ పరిధిలో లడక బజారు స్వామి అయ్యప్ప దేవాలయంఅయ్యప్ప దేవాలయం, నందు 14వ ఉత్సవంలో భాగంగా బుధవారం శ్రీ స్వామి అయ్యప్ప వారికి లడక్ బజార్ వైరా నది తీరము న ఆ రట్టు అనగా నది స్థానం మహోత్సవం నిర్వహించబడినది ఈ ఆ రట్టు మహోత్సవం కార్యక్రమానికి పోటెత్తిన భక్తులు ముఖ్యంగా మహిళలు అయ్యప్పలు అధిక సంఖ్యలో పాల్గొనడం జరిగింది తదుపరి ఈ ఆరట్టు మహోత్సవ కార్యక్రమంలో పాల్గొన్న టువంటి భక్తులకు పసుపు కుంకుమ తో అభిషేకించిన పసుపు కుంకుమ ప్రసాదాన్ని మహిళలకు నది ఒడ్డున ప్రసాదముగా అందజేయ బడినది ఈ కార్యక్రమంలో పెద్ద ఎత్తునమహిళలు మాలధారులు స్వామి తో నదీస్నానమాచరించి స్వామి వారికీ తమ ఆటపాటలతో ఆనందం తెలియజేయడం జరిగినది తదుపరి భక్తులకు స్వామివారి దాతల సహకారంతో అన్నప్రసాద వితరణ నిర్వహించడం జరిగినదిఈ సందర్భంగా మాట్లాడుతూ ఈ ఆలయ కమిటీ సభ్యులు ప్రతి సంవత్సరం లాగానే మండల పూజలో భాగంగా స్వామి అయ్యప్ప దేవాలయంలో ప్రతి ఏటా జరిగే కార్యక్రమంలో 14 వ సంవత్సరం కాబట్టి ఈరోజు అరటి ఉత్సవం ఉదయం నుంచి స్వామివారికి ఉదయం నుంచి అభిషేకాలు మధ్యాహ్నం స్వామి వారి ఉత్సవాలు మధ్యాహ్నం అన్నదానం సాయంత్రం పడిపూజ కార్యక్రమాలు జరుగుతాయని ప్రతి రోజు నిత్య దాతల సహకారంతో అన్నదానం జరుగుతుందని ఈ స్వామి దేవాలయము నందు ప్రజల సహకారంతో 14 మండల పూజా కార్యక్రమం దిగ్విజయం చేశారని తెలుపుతూ అందరికీ పేరుపేరునా స్వామి అయ్యప్ప కరుణ కటాక్షాలు ఉండాలని తెలిపారుఈ కార్యక్రమంలో చలవాది ధర్మారావు శ్రీనివాసరావు పుల్లారావు మురళి బాబు శ్రీనివాస రావునాగేశ్వరావుపసుపులేటి నాగేంద్ర శ్రీను రమేష్ జగన్మోహన్రావు అప్పారావు స్వాములు అయ్యప్ప లు పాల్గొన్నారు.

# పంట మార్పిడి పై అవగాహన కార్యక్రమం



కోరుట్ల, డిసెంబర్ 01 (ప్రజాపాలన ప్రతినిధి):కోరుట్ల మండలం కల్లూరు గ్రామంలో వ్యవసాయ అధికారిని మమత రైతులకు పంటల మార్పిడి పై అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. వేసంగి లో ఆరుతడి పంటలు మాత్రమే వేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ వనతడుపుల అంజయ్య , గ్రామ కార్యదర్శి ,రైతులు పాల్గొన్నారు.

## 45 మంది ఆవాస విద్యార్థులకు దుస్తుల పంపిణీ చేసిన డా. శైలేందర్ రెడ్డి



జగిత్యాల, డిసెంబర్, 01 ( ప్రజాపాలన ప్రతినిధి): సేవాభారతి ఆధ్వర్యంలో జగిత్యాల పట్టణంలో గత 29 సం.రాలుగా నిర్వహిస్తున్న శ్రీ వాల్మీకి ఆవాసం లో చదువుతున్న పేద విద్యార్థులకు ప్రముఖ వైద్య నిపుణులు డా. శైలేందర్ రెడ్డి దంత వైద్య నిపుణులు జన్మదినం సందర్భంగా 45 మంది విద్యార్థులకు స్కూల్ యూనిఫామ్స్ పంపిణీ చేసి, అన్నదానం చేశారు. ఈ సందర్భంగా డాక్టర్ శైలేందర్ రెడ్డి మాట్లాడుతూ గత ఇరవై తొమ్మిది సంవత్సరాలుగా సేవా భారతి ఆధ్వర్యంలో నిర్వహించబడుతున్న శ్రీ వాల్మీకి ఆవాసం లో ఎంతోమంది నిరుపేద విద్యార్థులు ఆశ్రయం పొంది ఉన్నత స్థాయికి ఎదిగారని తెలిపారు. ఇలాంటి విద్యా సంస్థకు తనవంతుగా చేయూతను అందించడం సంతోషం కలిగిస్తోందని అన్నారు. అన్ని దానాల కంటే విద్యా దానం గొప్పదని నిరుపేద విద్యార్థులకు ఉచితంగా విద్యను అందిస్తూ వారిని ఉన్నత స్థాయికి ఎదిగేలా కృషి చేస్తున్న ఆవాస నిర్వాహకులను అభినందించారు. ఈ కార్యక్రమంలో ఆవాస సభ్యులు చిత్తారి మధుకర్, ఆవాస ప్రముఖ్ సుద్దాల మల్లేశం వైద్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## నమిలికొండలో ఘనంగా ఎల్లమ్మ సిద్దోగం



కొడిమ్యాల, డిసెంబర్ 01(ప్రజాపాలన ప్రతినిధి): కొడిమ్యాల మండలంలోని నమిలికొండ గ్రామంలో గౌడ కులస్తులు ఘనంగా ఎల్లమ్మ సిద్దోగం నిర్వహించారు.గౌడ కులస్తులు అందరూ ప్రతి ఇంటి నుండి ఒక బోనం తీసుకెళ్లి మొక్కులు చెల్లించి రేణుక ఎల్లమ్మ తల్లి ప్రజలందరినీ చల్లగా చూడాలి అని వేడుకున్నారుఈ కార్యక్రమంలో గౌడ సంఘం అధ్యక్షులు మంద పరుశరామ్ గౌడ్, గౌడ సంఘం నాయకులు విక్కుర్తి నాగరాజు గౌడ్, రమేష్ గౌడ్,భాస్కర్ గౌడ్,మంద, శ్రీనివాస్ గౌడ్, కొడిమ్యాల ఎంపీపీ మేనెని స్వర్ణలత, కొడిమ్యాల సర్పంచ్ల ఫోరం మండల అధ్యక్షులు పునుగోటి కృష్ణారావు, సింగిల్విండో చైర్మన్ మేనేని రాజనర్సింగరావు, తెరాస మండల అధ్యక్షులు పులి వెంకటేష్ గౌడ్, నాయకులు మల్యాల నరేష్, లింగన్న, మహేందర్, బల్కం మల్లేష్ యాదవ్, బొడ్డు రమేష్, కొండగట్టు దేవస్థాన డైరెక్టర్ లింగా గౌడ్, గంగల మల్లేష్ యాదవ్, సురేష్, యుగేందర్ గౌడ్, యూసుఫ్, ఇంతియాజ్ నాయకులు గ్రామస్తులు పాల్గొన్నారు

## రోడ్డెక్కిన రైతన్నలు వంటావార్పుతో నిరసనలు



బీరుపూర్, డిసెంబర్ 01 (ప్రజాపాలన ప్రతినిధి): బీరుపూర్ మండల్ కమ్మునూర్ గ్రామంలో రైతులు పండించిన ధాన్యాన్ని కోనకపోవడంతో రైతన్నలు రోడ్లపై టెంట్లు వేసుకోని వంటావార్పుతో రోడ్డెక్కి నిరసనలు తేలపడంతో వచ్చిపోయే వాహనాలు ఎక్కేడికక్కడ నిలిచిపోయాయి. కోనుగోలు కేంద్రాలలో నెల రోజులుగా పోసిన వడ్లు నీలసి పోవడంతో వర్షాలకు తడిసి మ్యాచర్ రాకపోవడంతో వడ్లను తూకం చేయకపోవడంతో తీవ్ర ఇబ్బందులు ఏదుర్కొని రోడ్డెకమని రైతులు వాపోయారు. ఈ కార్యక్రమంలో తాటి తిరుపతి తోట సంతోష్ నవ్వ రాయమల్లు పుదారి మల్లయ్య తాటి రవీందర్ బందెల రత్నయ్య సంకెండ్ల లక్ష్మీరాజ్యం తాటి మల్లేష్ కుంబల రజలింగు తదితరులు రైతులు పాల్గొన్నారు.

## పెట్రోల్ ఉత్పత్తులపై రాష్ట్ర ప్రభుత్వం విధిస్తున్న వ్యాట్ వెంటనే తగ్గించాలి



కోరుట్ల, డిసెంబర్ 01 (ప్రజాపాలన ప్రతినిధి): బీజేపీ రాష్ట్ర అధ్యక్షులు బండి సంజయ్ కుమార్ ఆదేశాల మేరకు కోరుట్ల పట్టణ శాఖ ఆధ్వర్యంలో పెట్రోల్ ఉత్పత్తులపై రాష్ట్ర ప్రభుత్వం విధిస్తున్న వ్యాట్ ను తగ్గించి ప్రజలపై పడుతున్న భారం తగ్గే విధంగా చర్యలు తీసుకోవాలని కోరుట్ల తహసీల్దార్ కి వినతి పత్రం సమర్పించారు.ఈ సందర్భంగా బీజేపీ పట్టణ అధ్యక్షులు చిరుమల్ల ధనంజయ్ మాట్లాడుతూ పెట్రోల్ డీజిల్ ధరలపై ఇదివరకు ఉన్న ట్యాక్స్ లో గత నెలలోనేకేంద్ర ప్రభుత్వం కొంత ట్యాక్స్ ను తగ్గించిందని, రాష్ట్ర ప్రభుత్వం కూడా తమ వంతుగా కొంత ట్యాక్స్ ను తగ్గించి తమ చిత్తశుద్ధిని చాటుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో బీజేపీ కోరుట్ల పట్టణ అధ్యకులు చిరుమల్ల ధనంజయ్ , యూసుఫ్ నగర్ సర్పంచ్ గుగ్గిల్ల తుకారాం గౌడ్ ,ప్రధాన కార్యదర్శి పోతుగంటి శ్రీనివాస్, ఉపాధ్యక్షుడు బింగి వెంకటేష్, కౌన్సిలర్ మాడవేని నరేష్, జిల్లా కార్యదర్శి సాడిగె మహేష్,కోరుట్ల కార్యదర్శి ఎల్లాల నారాయణ రెడ్డి, ఐటీ సెల్ ఇంచార్జి ఇట్యాల నవీన్, కిసాన్ మోర్చా అధ్యక్షుడు ఆకుల రంజిత్, మైనారిటీ నాయకులు మహమ్మద్ తాహెర్, మహమ్మద్ చాంద్ పాషా, బీజేవైఎం కోరుట్ల పట్టణ ప్రధాన కార్యదర్శి చెట్లపెల్లి సాగర్, ఉపాధ్యక్షుడు కంటం శ్రీనివాస్, బీజేవైఎం నాయకుడు దమ్మ సంతోష్ లు పాల్గొన్నారు.

# నేను పుట్టి పెరిగిన ప్రపంచం..



బిఎస్.రాములు

## బాల్యం

మా చిన్నప్పుడు పనికోసం మాకు తెలిసిన వాళ్ళంతా బొంబాయికి వెళ్ళే వాళ్లు. జగిత్యాల నుండి వంద కిలోమీటర్ల దూరంలో వున్న నిజామాబాద్‌కు ఆర్టీసి బస్సులో వెళ్లే వాళ్లు. కంకర రోడ్డు. అక్కడి నుండి మీటరుగేజ్ రైలులో మన్మాడ్ చేరే వాళ్లు. మన్మాడులో బ్రాడ్‌గేజ్ రైలు ఎక్కి బొంబాయి దాదర్ రైల్వే స్టేషన్లో దిగే వారు. నిజాం రాజ్యం ఉన్నంత మేర మీటరు గేజ్ రైలు పట్టాలే చాలాకాలం కొనసాగాయి. బొంబాయికి పోవడమంటే పొరుగూరికి పోయినట్టుగా అనిపించేది. హైదరాబాద్ పట్టణం పోవడమంటే బొంబాయి కన్నా పెద్ద నగరమని పెద్దపెద్ద వాళ్లు పోతారని అనుకునే వాళ్లం. కానీ హైదరాబాద్‌కు అయిదు రూ.ల టిక్కెట్‌తో ఆరు గంటల ప్రయాణమైతే బొంబాయికి ఒక రోజంతా ప్రయాణం. అయినా బొంబాయి మనది, హైదరాబాద్ మనది కాదు అనే భావన చాలాకాలం కొనసాగింది.

బొంబాయి బట్టల మిల్లులు భారతదేశంలోని పారిశ్రామికీకరణకు తొలి ఆనవాళ్లు. ఇంగ్లాండులోను, దేశంలోని బట్టల మిల్లుల్లోను తయారయ్యే బట్టలు చవకగా దొరకడం వల్ల చేనేత కులాల వృత్తి అడుగంటి పోయింది. లక్షలాది మంది వంద యాభయ్యేళ్ళుగా బొంబాయి, సూరత్, అహ్మద్‌నగర్, షోలాపూర్, భీవండికి వలస వెళ్ళి ఎక్కువ మంది బట్టల మిల్లులో కార్మికులుగా చేరుతూ వచ్చారు. అనేకమైన సమ్మెలు జరిగాయి. మహాత్మా జ్యోతిబా పూలే, ఎన్.ఎమ్.లోకాండే నాయకత్వంలో సత్యశోధక ఉద్యమం ద్వారా బట్టల మిల్లు కార్మికుల సంఘాలను నెలకొల్పారు. అమెరికాలోని చికాగోలోని సమ్మె కన్నా చాలా ముందుగా 1862లో 12 గంటలకు పని గంటలు తగ్గించాలని సమ్మె చేసి జీతాలు పెంచుకొని సాధించారు.

అలా మా అమ్మ బొంబాయిలో నాన్నతో పాటు వుంటూ బీడీలు నేర్చుకుంది. జగిత్యాలకు వచ్చాక బీడీ పరిశ్రమ లేకపోవడంతో కోరుట్లకు వలస వెళ్ళి బీడీలు చేసింది. కోరుట్లలో సి. ప్రభాకర్ ఇంట్లో బంగ్లామీద కిరాయికి ఉండేది. కోరుట్లలో మంచినీళ్ళకు ఊరంతా కలిసి ఒకటే బావి వుండడం వల్ల నీళ్ళకోసమే గంటల తరబడి సమయం వృధా అయ్యేది. దాంతో అమ్మలాంటి నలుగురు కలిసి కంపెనీ మేనేజర్‌ను, పెద్ద సేఠ్‌ను అడిగి జగిత్యాలలో బీడీల తయారీ కేంద్రాన్ని పెట్టించుకున్నారు. అలా అమ్మ బీడీలు చేస్తూ కష్టపడి చదివిస్తూ మా అన్నపై, నాపై ఎన్నో ఆశలు పెట్టుకుంది.

మా అన్నతోపాటు ఉప్పులంచ రాములు, కస్తూరి సత్తెయ్య, వేముల భూమరాజం, ఇంకొంతమంది విద్యార్థులు స్కూలుకు వెళ్లకుండా ఆటలాడుకొని చుట్టిబెల్ కొట్టిన తరువాత అందరితో పాటు ఇంటికి చేరేవాళ్ళు. నేను ఒకట్రెండు సార్లు చూసి అమ్మకు, తాతకు ఫిర్యాదు చేశాను. అన్న నన్ను గట్టిగ రెండువేశాడు. అమ్మ అన్నను కొట్టింది. అన్న మొండికేసి బడికే పోనన్నాడు. దాంతో చూసి చూసి ఒక కోమటి షావుకారు వద్ద కిరాణా షాపులో నెలకు మూడు రూపాయల జీతానికి ఉంచింది అమ్మ. అక్కడ అన్న సరిగా కుదురుకోలేదు. ఆ పని కూడా ఎగవేసేవాడు. తన క్లాస్‌మేట్లతో ఆటలు ఆడుకుండేవాడు. వాళ్ళు బడికి పోయినా, అన్న బడి తప్పించేవాడు. చిన్నప్పుడు బడిలో బాగా కొట్టేవారు. ఆ దెబ్బల బాధకే చాలామంది బడి మానేశారు. అందులో మా అన్న ఒకడు.

(మిగతాభాగం రేపటి సంచికలో..)

## ఆరుట్ల నుండి నారాయణపూర్ వరకు బస్సులు నడపాలి



ఇబ్రహీంపట్నం డిసెంబర్ తేది 1ప్రజాపాలన ప్రతినిధి. బుధవారం సర్పంచ్ కొంగర విష్ణువర్ధన్ రెడ్డి ఇబ్రహీంపట్నం బస్ డిపో మేనేజర్ బాబు నాయక్ ని కలిసి ఆరుట్ల నుండి హైదరాబాద్ కు మరియు ఆరుట్ల నుండి నారాయణపురం వరకు బస్ సర్వీస్ లు నడుపుట గురించి వినతి పత్రం ఇవ్వడం జరిగింది. దీనికి డిపో మేనేజర్ సానుకూలంగా స్పందించారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ అనంగల్ల యాదయ్య,మాజీ కో ఆప్షన్ సభ్యులు సలాం, సుంకరి ప్రవీణ్ కుమార్, పోలమోని రాజు, వస్పరి కుమార్ తదతరులు పాల్గొన్నారు.

# గజ్వేల్ ఇంజనీర్స్ సదస్సులో.. లెక్చరర్ గా మారిన పంచాయతీ రాజ్ ఇంజనీర్-ఇన్- చీఫ్



హైదరాబాద్ 01 డిసెంబర్ ప్రజాపాలన ప్రతినిధి: గజ్వేల్ లోని సంయుక్త కార్యాలయ సముదాయం ఇంటిగ్రేటెడ్ ఆఫీస్ కాంప్లెక్స్ (ఐఓసీ) సి.బ్లాక్ సమావేశ మందిరంలో ఇంజనీరింగ్ సాంకేతిక పరిజ్ఞానం అవగాహన సదస్సును సూపరింటెండెంట్ ఇంజనీర్ వి.కనకరత్నం ఆద్వర్యంలో నిర్వహించారు. ఈ సదస్సు కు పంచాయతీ రాజ్ ఇంజనీర్-ఇన్-చీఫ్. ఎ.జి.సంజీవ రావు ముఖ్య అతిథిగా విచ్చేశారు. హైదరాబాద్ నాణ్యత పర్యవేక్షణ డివిజన్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ రాంమోహన్ రావు, సంగారెడ్డి జిల్లా పంచాయతీ రాజ్ ఇంజనీర్ తుమ్మలపల్లి జగదీశ్వర్,ఆందోల్ పంచాయతీ రాజ్ డివిజన్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ అంజయ్య తాల్క హాజరయ్యారు. మెదక్ రీజియన్ పరిధిలో ని డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజినీర్స్, అసిస్టెంట్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్స్, అసిస్టెంట్ ఇంజనీర్స్, టెక్నికల్ ఆఫీసర్స్, కాంట్రాక్టర్లు ఏజెన్సీలు తదితరులు సదస్సుకు హాజరైనారు.మొదట ముఖ్య అతిథి ఏ.జి.సంజీవరావు జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. తదుపరి ముఖ్య అతిథి మాట్లాడుతూ...పని పూర్తి అయిన తరువాత నాణ్యత పర్యవేక్షణ అధికారులు వచ్చి రోడ్డును చేసిన పనిని పగులకొట్టి పరీక్షలు జరపకుండా... పని జరుగుతున్న సమయంలో క్షేత్ర స్థాయిలో పనిచేసే ఇంజనీర్స్ కు కాంట్రాక్టర్లకు తగిన సలహాలు సూచనలు ఇవ్వాలని ఆదేశించారు.పోస్ట్ మార్టం పద్ధతిని అనుసరించ వద్దని సలహా ఇచ్చారు. ప్రభుత్వం తీసుకున్న ఫ్లాగ్ షిప్ ప్రోగ్రాం అయిన రైతు వేదికలు, వైకుంఠ ధామాలు పూర్తిచేసి నందుకు ఫీల్డ్ ఇంజనీర్స్ ను అభినందించారు.వైకుంఠ ధామాల పథకం ఇతర రాష్ట్రాలలో లేదని ఇది తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి యొక్క ఆలోచనా విధానం తో ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. కాంట్రాక్టర్లు మరియు వారి వద్ద పనిచేసే సూపర్ వైజర్లు కు ఇంజనీరింగ్ సాంకేతిక పరిజ్ఞానం విషయంలో ఎప్పటికప్పుడు అవగాహన కల్పించడం మంచిదని సూచించారు.అసిస్టెంట్ ఇంజనీర్ సంబంధించిన మేస్త్రీ తో కూడా మాట్లాడుతూ ఎప్పటికప్పుడు తగిన సలహాలు సూచనలు ఇవ్వాలని అభిప్రాయం వ్యక్తం చేశారు. ఇలాంటి సదస్సులు తరచూ నిర్వహించాలని అభిప్రాయపడ్డారు.వివిధ రకాల ప్రాబ్లమ్స్ ను ఏవిధంగా నివారించ గలమో అని అనేక ఉదాహరణలతో వివరించడం జరిగింది. రోడ్డు మూల మలుపు వద్ద రోడ్డు నిర్మాణం ఏవిధంగా ఉండాలి సూపర్ ఎలివేషన్ ను ఏవిధంగా డిజైన్ చేయాలో బోర్డు పైన ఉదాహరణలతో సహా కళాశాల లెక్చరర్ లాగా అందరికీ అర్థమయ్యే విధంగా వివరించారు. క్వాలిటీ కంట్రోల్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ మోహన్ రావు ప్రొజెక్టర్ ద్వారా నాణ్యత పర్యవేక్షణ నియంత్రణ పద్ధతులను కూలంకషంగా వివరించారు. తదుపరి సూపరింటెండింగ్ ఇంజనీర్ వి.కనకరత్నం ఆద్వర్యంలో ముఖ్య అతిథిని ఘనంగా సత్కరించారు. ఇలాంటి సదస్సులు నిర్వహించడం ద్వారా ఎంతో ఉపయోగకరంగా ఉంటుందని పలువురు ఇంజనీర్స్ అభిప్రాయపడ్డారు. ఇలాంటి వర్క్ షాప్ లు చాలా ఉపయోగకరంగా ఉంటుందని జరుగుతుందని పంచాయతీ రాజ్ సూపరింటెండింగ్ ఇంజనీర్ వి.కనకరత్నం అభిప్రాయపడ్డారు. ఇలాంటి మంచి అవకాశం అని అందరు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.

## అనాథ వృద్ధుల ఆశ్రమంను ఆదుకున్న రోటరీ క్లబ్ ఆఫ్ చిట్యాల



యాదాద్రి- భువనగిరి జిల్లా 30 నవంబర్ ప్రజాపాలన ప్రతినిధి:రోటరీ క్లబ్ ఆఫ్ చిట్యాల ఆధ్వర్యంలో మంగళవారం నాడు నార్కట్ పల్లి మండల కేంద్రంలోని "అనాథ వృద్ధుల ఆశ్రమం" లో రోటరీ చిట్యాల అధ్యక్షుడు మందడి జనార్దన్ రెడ్డి దాతృత్వం లో రెండు క్వి%శీ%టాల బియ్యం డా.ఎంపల్ల బుచ్చిరెడ్డి చైర్మన్, న్యూ క్లబ్స్ తెలంగాణ రీజియన్, మందడి జనార్దన్ రెడ్డి చేతుల మీదుగా ఆశ్రమ నిర్వాహకులు నూతనగంటి కవిత కృష్ణకు అందజేశారు. ఈ కార్యక్రమంలో గడ్డం జ్ఞాన ప్రకాష్ రెడ్డి అసిస్టెంట్ గవర్నర్ 2022-23 చిట్యాల క్లబ్ కార్యదర్శి తీగల కిరణ్ కుమార్, ఉపాధ్యక్షులు మేడి ఉపేందర్, కోశాధికారి దేవరపల్లి భగవంత రెడ్డి, భువనగిరి పోర్ట్ కార్యదర్శి జిట్ట భాస్కర్ రెడ్డి,సభ్యులు కొలను చెలిమి జంగయ్య, రాంరెడ్డి తదితరులు పాల్గొన్నారు. మనం ఎంత ఇచ్చామని కాదు... ఇతరుల అవసరాన్ని గుర్తించి మంచి మనసుతో చేసే ఏలాంటి సహాయం మైన గొప్పదని అలాంటి ఆలోచన రావడమే గొప్ప అని గడ్డం జ్ఞాన ప్రకాశ్ రెడ్డి అభిప్రాయపడ్డారు. ఆశ్రమ వాసులు సహృదయంతో ముందుకొచ్చే దాతలకు కృతజ్ఞతలు తెలియజేశారు.

## రోడ్డుపై పారుతున్న నీటిని ఆపి రోడ్డును మరమత్తు చేయించాలని సిపిఎం డిమాండ్....



ఇబ్రహీంపట్నం నవంబర్ తేది 1ప్రజాపాలన ప్రతినిధి :మంచాల మండలంలో బండాలేమూర్ గ్రామంలో సాతెల్లి జగన్ ఇంటి నుండి గూదే బిక్షపతి ఇంటి వరకు మిషన్ భగీరథ తాగునీటి పైప్లైన్ లీకేజ్ అయ్యి నీళ్లు రోడ్డు పై నిలిచి గుంతలు గుంతలు గా ఏర్పడి మురికి గంటలుగా చెరువులను తలపిస్తులీ నడవలేని స్థితికి చేరుకుంది. రెండు నెలల నుంచి ఈ దుస్థితి ఉన్నా అధికారులు పట్టించుకోవడం లేదు దీనిని వెంటనే రిపేర్ చేయించాలని డిమాండ్ చేస్తూ ఈరోజు బండ లేమూర్ పంచాయతీ కార్యదర్శి కి సిపిఎం పార్టీ తరఫున వినతిపత్రం అందజేయడం జరిగింది. రోడ్డుపై నీళ్లు నిలిచి గుంతలు గా ఏర్పడి నడవలేని స్థితిలో ఉంది. బస్తీవాసులు వచ్చేపోయే వారు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారు. కావున లీకేజీలు బాగుచేసి రోడ్డును మరమతు చేయాలని కోరుతున్నారు. చరిత్రలో కూడా బండా లేమూర్ గ్రామంలో ఇలాంటి పరిస్థితులు జరగలేదని అన్నారు. ఇప్పటికైనా బాగుచేయకపోతే జిల్లా కలెక్టర్ ను కలుస్తామని చెప్పారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ లు పల్లె వీరయ్య, పొచమోని కృష్ణ, మాజి ఎంపీటీసీ వట్టి వెంకటేష్, వార్డు మెంబర్లు జోగు శ్రీనివాస్, జోగు రాజు,మాజి వార్డు సభ్యులు జాపల సుదర్శన్, గ్రామస్థులు వట్టి రాజు, మల్లం జంగయ్య, జాపరిగుడెం సత్తయ్య, కూతురు చంద్రకళ, కొంకాని జంగయ్య, జోగు బుగ్గరాములు, గడ్డం రవి తదతరులు పాల్గొన్నారు.



## మున్సిపల్ పారిశుద్ధ్య కార్మికులకు సెకండ్ డోస్ వాక్సినేషన్



వికారాబాద్ బ్యూరో 01 డిసెంబర్ ప్రజాపాలన : ప్రతి పారిశుద్ధ్య కార్మికుడు రెండో డోస్ వ్యాక్సినేషన్ తీసుకోవాలని వికారాబాద్ మున్సిపల్ ఛైర్ పర్సన్ చిగుళ్లపల్లి మంజుల రమేష్ అన్నారు. బుధవారం ఛైర్ పర్సన్ ఆధ్వర్యంలో వికారాబాద్ మున్సిపల్ కార్యాలయంలో పారిశుద్ధ్య కార్మికులకు వాక్సినేషన్ సెకండ్ డోస్ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఛైర్ పర్సన్ మాట్లాడుతూ డిసెంబర్ 1 వరల్డ్ ఎయిడ్స్ డే ను పురస్కరించుకుని మెడికల్ సిబ్బందితో ప్రత్యేక అవగాహన కల్పించారు. స్వచ్ఛ సర్వేక్షన్ 2022 పై ప్రత్యేక అవగాహన కార్యక్రమం నిర్వహించామని పేర్కొన్నారు.స్వచ్ఛ సర్వేక్షన్ 2022 నాటికి పారిశుద్ధ్యం విషయంలో వికారాబాద్ మున్సిపల్ ను మరింత మెరుగైన ర్యాంకు సాధించే దిశగా తీసుకెళ్లడానికి మున్సిపల్ పాలకవర్గం, సిబ్బంది, కార్మికులు ప్రతి ఒక్కరు కృషి చేయాలి అన్నారు. ముఖ్యంగా డిసెంబర్ 1 ఎయిడ్స్ డే ను పురస్కరించుకొని వికారాబాద్ జిల్లాలో చాలా వరకు ఎయిడ్స్ కేసులు తగ్గడం ఆనందించదగ్గ విషయం అన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్, సిబ్బంది, మెడికల్ సిబ్బంది, మున్సిపల్ పారిశుద్ధ్య కార్మికులు తదితరులు పాల్గొన్నారు.

## కార్మిక చట్టలను కలరాస్తున్న కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు



ఇబ్రహీంపట్నం డిసెంబర్ తేది 1ప్రజాపాలన ప్రతినిధి :భారత కమ్యూనిస్టు పార్టీ (మార్క్సిస్టు ) రంగారెడ్డి జిల్లా తుర్కయంజాల్ 22-25 జనవరి న జరిగే తెలంగాణ రాష్ట్ర 3వ మహాసభల సందర్భంగా ఇబ్రహీంపట్నం మున్సిపాలిటీ సీతారాంపేట్ లో మాస్ క్యాంపెయిన్ నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా ఇబ్రహీంపట్నం మున్సిపల్ కార్యదర్శి %ఎష్ట్ర%. ఎల్లేశ మాట్లాడుతూ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు కార్మికుల హక్కులను కళరస్తున్న పరిస్థితి ఉందన్నారు. సుప్రీం కోర్టు ఇచ్చిన తీర్పు ప్రకారం సమాన పనికి సమాన వేతనం చెల్లించాలని తీర్పు ఇచ్చిన రాష్ట్ర ప్రభుత్వం హామలు చేయని పరిస్థితి ఉందన్నారు.44 చట్టలను 4 కోడ్ లుగా చేసి కార్మికులు హక్కులను కలరాస్తున్న కేంద్రం లో ఉన్నటువంటి బిజెపి, రాష్ట్రంలో వున్నా తెరాస ప్రభుత్వాలు గద్దెదించాలన్నారు. రంగారెడ్డి జిల్లా తుర్క యంజాల్ లో జనవరి 22-25 జరిగే తెలంగాణ రాష్ట్ర 3వ మహాసభలను జయప్రదం చేయాలన్నారు. ఈ కార్యమంలో జిల్లా సెక్రటరీ సభ్యులు బి. సామెల్, సిపిఎం మండల కార్యదర్శి. చేతాల్ల జంగయ్య,శంకర్,ముసిలయ్య గణేష్, జగన్, యాదగిరి, బుగ్గరాములు, షేప్పివున్నిసా, స్వప్న,భిక్షపతి, యాదయ్య, యాదయ్య, సాయఫ్, లింగం స్వామి తదితరులు పాల్గొన్నారు.

## గోపయ్య కుటుంబాన్ని పరామర్శించిన మల్లిబాబు యాదవ్..



తల్లాడ, డిసెంబర్ 1 (ప్రజాపాలన న్యూస్): . తల్లాడ మండల పరిధిలోని మల్లారం గ్రామానికి చెందిన జొనబోయిన గోపయ్య ఇటీవల అనారోగ్యంతో మృతిచెందారు. ఈ విషయం తెలుసుకున్న డిసిసిబి డైరెక్టర్ మేకల మల్లిబాబు యాదవ్ బుధవారం ఆ కుటుంబాన్ని పరామర్శించి ప్రగాఢ సానుభూతిని సంతాపాన్ని వ్యక్తం చేశారు. తొలుత ఆయన చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో రాచబంటి పాపారావు, పంపాద్రి, లింగయ్య రామకృష్ణ, సురేష్ పాల్గొన్నారు.

## డాక్టరేట్ పట్టా పొందిన నిరుపేద రైతుబిడ్డ




బోనకల్, డిసెంబర్ 1 ప్రజా పాలన ప్రతినిధి: మండలంలో బ్రాహ్మణపల్లి గ్రామానికి చెందిన నిరుపేద కుటుంబంలో పుట్టి వ్యవసాయ కూలీలైన వెంకటేశ్వర్లు, దుర్గ దంపతుల కుమారుడు గుడిద గోపి వ్యవసాయ శాస్త్రంలో పీహెచ్ డీ పూర్తి చేసి డాక్టరేట్ సాధించాడు. ఇంటర్ పూర్తి అయ్యాక ఉపాధ్యాయులు శ్రీనివాసరావు ప్రోత్బలంతో మరియు వ్యవసాయం పై మక్కువతో ప్రొ. జయశంకర్ తెలంగాణ రాష్ట్ర వ్యవసాయ విశ్వవిద్యాలయంలో ఇంజనీరింగ్ జాయన్ అయ్యి 2016 లో పూర్తి చేసారు. తమిళనాడు విశ్వ విద్యాలయంలో ఎమ్ టెక్ (వ్యవసాయ శాస్త్రం) 2018 పూర్తి చేసారు. అనంతరం కేరళ విశ్వ విద్యాలయంలో కేరళ రాష్ట్రంలో తరచుగా వచ్చే వరదల పై పరిశోదనలు చేసినందుకు గాను జాతీయ మరియు అంతర్జాతీయ పత్రికలలో 7 పరిశోదనా పత్రాలు,5 వ్యాసాలు ప్రచురించారు. పేదరికం వెంటాడుతున్న వెనుకడుగు వేయక డాక్టరేట్ పట్టా పొంది గుడిదే గోపి లక్ష్యం సాధించాడు. ప్రస్తుతం డాక్టరేట్ పట్టా పొంది ప్రొ జయశంకర్ తెలంగాణ రాష్ట్ర విశ్వవిద్యాలయంలో అసిస్టెంట్ ప్రొఫెసర్ గా పనిచేస్తున్నారు.పట్టుదల ఉంటే కానిది ఏది లేదు అనడానికి మంచి ఉదాహరణగా నిలిచాడు.సోదరి అగ్రికల్చర్ డిప్లమాలో విద్యను అభ్యసించి ఉద్యోగ వేటలో ఉంది. ఇంతటి ప్రోద్బలం అందించిన తల్లిదండ్రులకు మరియు ఉపాధ్యాయులకు గోపి అభినందనలు తెలిపాడు.

# 'గమనం' విడుదలకు అంతా సిద్ధం




శ్రియ ప్రధాన పాత్రలో నటించిన చిత్రం గమనం. ఈ సినిమా మూడు విభిన్నమైన కథలతో ఆసక్తికర స్క్రీన్ ప్లేతో సాగబోతుంది. ఆ మూడు కథలకు సంబంధించిన విషయాలు హృదయాన్ని హత్తుకునేలా ఉ ంటాయి. ప్రతి ఒక్కరు కూడా ఫీల్ కు గురి అయ్యేలా ఉంటుందని ఇప్పటికే విడుదల అయిన టీజర్ మరియు ట్రైలర్ ను చూస్తుంటే అర్థం అవుతోంది. ట్రైలర్ తో సినిమాపై అంచనాలు ఆసక్తిని పెంచడంలో సక్సెస్ అయ్యాయి. ముఖ్యంగా ట్రైలర్ లో చివర్లో వచ్చిన వరద షాట్స్ సినిమా లో అసలు ఉండబోతున్న మ్యాటర్ ఏంటీ అన్నట్లుగా ఆసక్తిని కలిగిస్తుంది. తెలుగు లో మాత్రమే కాకుండా సౌత్ లో అన్ని భాషల్లో నార్త్ లో హిందీలో విడుదల కాబోతున్న ఈ సినిమా ప్రమోషన్ కార్యక్రమాలు మొదలయ్యాయి. డిసెంబర్ 10వ తారీకున విడుదల కాబోతున్న ఈ సినిమా లో శ్రియా మాత్రమే కాకుండా ప్రియాంక జవాల్కర్ ఇంకా పలువురు నటీ నటులు కనిపించబోతున్నారు. శ్రియ ఈ సినిమాలో చెవిటి తల్లి పాత్రలో కనిపించబోతుంది. భర్త చేతిలో మోస పోయి చిన్నారిని పెంచుకుంటూ జీవనం సాగిస్తూ ఉంటుంది. మరో వైపు క్రికెట్ అంటే ప్రాణం అయిన వ్యక్తి అమ్మాయి ప్రేమలో పడి తన జీవితాన్ని ఎలాంటి మలుపులు తిరిగేలా చేసుకున్నాడు అనేది ఇంకో కథ. ఇక చివరగా చెత్త ఏరుకునే పిల్లలు తమ పుట్టిన రోజు గురించి.. పుట్టిన రోజు వేడుక గురించి సెర్చ్ చేస్తూ ఉ ంటారు. అలాంటి ఈ మూడు కథలకు ఉన్న కనెక్షన్ ఏంటీ.. అసలు ఎందుకు ఈ మూడు కథల్లో విషాదం జరిగింది అనేది సినిమా. గత ఏడాది కాలంగా గమనం సినిమాకు సంబంధించిన ప్రమోషన్ వీడియోలు మరియు పోస్టర్ లు సందడి చేస్తూనే ఉన్నాయి. ప్రతి ఒక్కరు కూడా సినిమా పై అంచనాలు పెంచే విధంగా మాట్లాడారు. నిత్యా మీనన్ ఈ సినిమాలో కీలక పాత్రలో కనిపించబోతుంది. ఆమె సింగర్ గా వింటేజ్ లుక్ లో కనిపిస్తుంది. మొత్తానికి ఈ సినిమా అన్ని రకాల మనుషులను అన్ని వర్గాల వారిని ఆకట్టుకునే కథను కలిగి ఉ ందని ట్రైలర్ చూస్తుంటే అర్థం అవుతుంది. కనుక సినిమా తప్పకుండా ఆకట్టుకునే విధంగా ఉంటుందనే నమ్మకంను ప్రతి ఒక్కరు వ్యక్తం చేస్తున్నారు.

# "పుష్ప" రాజ్ వేడుకకి గెస్ట్ పై క్లారిటీ.?



ఐకాన్ స్టార్ అల్లు అర్జున్ హీరోగా రష్మికా మందన్నా హీరోయిన్ గా క్రియేటివ్ దర్శకుడు సుకుమార్ తెరకెక్కించిన భారీ పాన్ ఇండియన్ సినిమా "పుష్ప" కోసం అందరికీ తెలిసిందే. మొత్తం రెండు భాగాలుగా తెరకెక్కిస్తున్న ఈ చిత్రంలో పార్ట్ 1 ఇప్పుడు విడుదలకు సిద్ధం అవుతూ ఫైనల్ షూట్ కి కూడా సన్నద్ధం అయ్యింది. మరి ఇదిలా ఉండగా ఈ చిత్రం ప్రీ రిలీజ్ కి సంబంధించి కొన్ని రోజులు నుంచి ఓ టాక్ కొనసాగుతున్న సంగతి తెలిసిందే. ఈ చిత్రానికి స్పెషల్ గెస్ట్ గా పలువురు బిగ్ స్టార్స్ పేర్లే వినిపించాయి కానీ లేటెస్ట్ గా ఇంకో టాక్ ఏమిటంటే పుష్ప వేడుకకి ఏ గెస్ట్ ని పిలవబోవడం లేదట. అయితే ఇది తెలుగు వెర్షన్ వరకూ మాత్రం అని తెలుస్తుంది. లాస్ట్ టైం లానే ఈసారి కూడా సోలో ప్రీ రిలీజ్ నే ఉంటుందట. మరి దీనిపై మరింత క్లారిటీ రావాల్సి ఉంది. ఇక ఈ భారీ సినిమాకి దేవిశ్రీ ప్రసాద్ సంగీతం అందిస్తుండగా మైత్రి మూవీ మేకర్స్ నిర్మాణం వహిస్తున్న సంగతి తెలిసిందే.

# పుష్పక విమానం ఓటీటీ స్ట్రీమింగ్ అలర్ట్



ఆనంద్ దేవరకొండ నటించిన పుష్పక విమానం నవంబర్ 12న ప్రేక్షకుల ముందుకు వచ్చిన విషయం తెల్సిందే. విజయ్ దేవరకొండ స్వయంగా నిర్మించిన ఈ సినిమాను చాలా అగ్రసివ్ గా ప్రమోట్ చేయడం జరిగింది. దాంతో సినిమాకు మంచి ఓపెనింగ్స్ వచ్చాయని ట్రేడ్ వర్గాల వారు అంటున్నారు. ఇక ఈ సినిమా పూర్తిగా సేఫ్ ప్రాజెక్ట్ అని.. విజయ్ దేవరకొండకు కమర్షియల్ గా ఈ సినిమా మంచి ఫలితాన్ని తెచ్చి పెట్టింది అనే అభిప్రాయంను ఇండస్ట్రీ వర్గాల వారు వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికే కమర్షియల్ గా మంచి సక్సెస్ అయిన పుష్పక విమానం మరోసారి ప్రేక్షకుల ముందుకు వచ్చేందుకు సిద్దం అవుతోంది. ఈసారి ఆహా వారు భారీ ఎత్తున ప్రమోట్ చేస్తూ పుష్పక విమానంను స్ట్రీమింగ్ చేయబోతున్నారు. టాలీవుడ్ వర్గాల ద్వారా అందుతున్న సమాచారం ప్రకారం ఈ సినిమాను ఆహా వారు భారీ మొత్తానికి కొనుగోలు చేయడం జరిగిందట. విజయ్ దేవరకొండ విడుదల అనంతరం నెల రోజుల తర్వాత స్ట్రీమింగ్ చేసే విధంగా ఒప్పందం కుదుర్చుకుని ఓటీటీ రైట్స్ ను అమ్మేయడం జరిగింది. ఈ సినిమాను ఆహా వారు డిసెంబర్ 10న స్ట్రీమింగ్ చేయాలనే నిర్ణయానికి వచ్చారు. ఇటీవలే సినిమా వచ్చిన కారణంగా జనాల్లో ఇంకా ఆసక్తి ఉంది. పబ్లిసిటీ అగ్రసివ్ గా చేయడం వల్ల మంచి పబ్లిసిటీ దక్కింది. కనుక ఆహా లో కూడా ఈ సినిమాను చూసేందుకు జనాలు ఎగబడే అవకాశం ఉందంటున్నారు. అందుకే మరీ ఆలస్యం చేయకుండా ఈ సినిమాను స్ట్రీమింగ్ చేయాలనే నిర్ణయానికి వచ్చారు. ఆహా లో ఈమద్య కాలంలో వరుసగా క్రేజీ మూవీస్ స్ట్రీమింగ్ అవుతున్నాయి. చిన్న సినిమాలే అయినా కూడా మంచి విజయాలను సొంతం చేసుకుంటున్నాయి. దాంతో పుష్పక విమానం కూడా ఆహా ఓటీటీ లో తప్పకుండా మంచి విజయాన్ని సొంతం చేసుకుంటుందనే నమ్మకంను ఇండస్ట్రీ వర్గాల వారు వ్యక్తం చేస్తున్నారు. ఆహా లో ఈ మద్య కాలంలో స్ట్రీమింగ్ అవుతున్న సినిమాలకు మంచి రెస్పాన్స్ దక్కింది. కనుక ఆ సెంటిమెంట్ తో ఈ సినిమా కూడా ఓటీటీ లో విడుదల అయ్యి మంచి టాక్ ను దక్కించుకుని అత్యధిక రన్ టైమ్ ను కూడా దక్కించుకుంటుందనే నమ్మకంను ఆహా టీమ్ వ్యక్తం చేస్తున్నారు. ఆనంద్ దేవరకొండకు ఈ సినిమా తో నటుడిగా మంచి పేరు వచ్చింది. లేచి పోయిన భార్య కోసం వెదికే పాత్రలో ఆనంద్ దేవరకొండ కనిపించిన విషయం తెల్సిందే.

# జెర్సీ మేకర్స్ రిలీజ్ ముందు కొత్త పోస్టర్




తెలుగులో క్రిటిక్స్ ప్రశంసలు పొందిన జెర్సీ చిత్రాన్ని హిందీలో అదే టైటిల్ తో రీమేక్ చేస్తున్న సంగతి తెలిసిందే. హిందీ జెర్సీ చిత్ర నిర్మాతలు కొత్త పోస్టర్ తో అభిమానులను అలరించారు. ఒరిజినల్ తెలుగు సినిమా జెర్సీకి దర్శకత్వం వహించిన జాతీయ అవార్డు గ్రహీత గౌతమ్ తిన్ననూరి ఈ చిత్రానికి దర్శకత్వం వహిస్తున్నారు. ఈ చిత్రం కొత్త సంవత్సరం కానుకగా ఒక రోజు ముందే అంటే డిసెంబర్ 31న ప్రేక్షకుల ముందుకు రానుంది. కొత్త పోస్టర్ సినిమాలో తండ్రీ కొడుకుల బంధానికి ప్రాణం పోసింది. షాహిద్ కపూర్ నటించిన జెర్సీ ఇప్పటికే అభిమానులు ఎంతో ఆసక్తిగా ఎదురుచూస్తున్న చిత్రంగా ప్రచారం ఉ ంది. అందుకే సరైన రిలీజ్ తేదీని టీమ్ ఫిక్స్ చేసుకుంది. కబీర్ సింగ్ లాంటి అద్భుతమైన విజయం తర్వాత కొంత గ్యాప్ తో షాహిద్ జెర్సీ సినిమా చేస్తున్నారు. ఇప్పటికే పోస్టర్లు.. వీడియోలు హృదయాలను గెలుచుకున్నాయి. షాహిద్ కపూర్ పాత్ర.. అతని కొడుకు కిట్టు (రోనిత్ కమ్రా పోషించిన) షూలేస్ లను కడుతున్న పోస్టర్ ఆద్యంతం ఎమోషన్ ని కలిగిస్తోంది. తన కొడుక్కి జెర్సీ అయినా కొనివ్వలేని తండ్రిగా.. విఫలమైన క్రికెటర్ గా షాహిద్ నటిస్తున్నారు. జెర్సీ హృదయాల్ని కదిలించే కథ. కలల్ని నిజం చేసుకోవాలనుకునే యువతరం కథ.. యూత్ శక్తిపై మీకు నమ్మకం కలిగించేలా.. సినిమా ఆద్యంతం సీటు అంచున ఉంచేలా అద్భుతంగా తెరకెక్కిందిట. ఈ చిత్రంలో షాహిద్ కపూర్ సరసన మృణాల్ ఠాకూర్ తొలిసారిగా నటిస్తుంది. సీనియర్ నటుడు పంకజ్ కపూర్ పెద్ద తెరపైకి తిరిగి వస్తున్నారు. అతను ఈ చిత్రంలో క్రికెట్ కోచ్ గా కనిపిస్తాడు. తాజాగా షాహిద్ ఇన్స్టాగ్రామ్లో పోస్టర్ను పంచుకున్నాడు. "తండ్రిగా ఇది నాకు ఇష్టమైన జెర్సీ పోస్టర్" అని రాశాడు. అతని సోదరుడు ఇషాన్ ఖట్టర్ పోస్టర్ కోసం వ్యాఖ్యల విభాగంలో తన హార్ట్ ని కురిపించాడు. ఈ చిత్రాన్ని అల్లు అరవింద్ - అమన్ గిల్- దిల్ రాజు- ఎస్ నాగ వంశీ సమర్పిస్తున్నారు. షాహిద్ కపూర్ మళ్లీ జెర్సీ ట్యూన్స్ ని హమ్ చేయడం కోసం కబీర్ సింగ్ సంగీత స్వరకర్తలు సచేత్-పరంపరా ని బరిలో దించారు. షాహిద్ ఇటీవల తన అభిమానులతో ఇంటరాక్ట్ అయ్యాడు. అతని జెర్సీ షూట్ గురించి అనేక విషయాలు వెల్లడించాడు. ఒక ప్రశ్నకు సమాధానంగా.. షాహిద్ కపూర్ సినిమా చిత్రీకరణ సమయంలో తన పెదవికి గాయం అయిన సంగతి తెలిసిందే. 31 డిసెంబర్ డేట్ లాకైంది. నానీ జెర్సీలా మెప్పిస్తుందా లేదా? అన్నది వేచి చూడాలి.

# బాలయ్యతోనే బ్రహ్మీ పరాచికమా?




వాట్టాడూ .. వాట్ నాట్టాడూ? ఏమిటా పరాచికం.. ఆ ఇద్దరి మధ్యా ఎంతగా చనువు ఉంటే మాత్రం.. బ్రహ్మీతోనే పరాచికమా? ఏదైతేనేం నటసింహా నందమూరి బాలకృష్ణ హోస్ట్ గా ఓటీటీ డెబ్యూ బ్లాక్ బస్టర్ హిట్ అనే చెప్పాలి. ఇప్పటికే పలువురు గెస్ట్ లతో బాలయ్య అన్ స్టాపబుల్ ఎపిసోడ్స్ ఆద్యంతం రక్తి కట్టిస్తున్నాయి. ఆయన వ్యాఖ్యానం నభోతోన భవిష్యతి అన్న చందంగా సాగుతోం ది. ఎన్.బి.కే విసిరే చెణుకులు చాకచక్యమైన పంచ్ లు జోక్ లు అన్నీ పటాకాలా పేల్తున్నాయి. మొత్తానికి ఆహా టీఆర్పీ ని పెంచడంలో బాలయ్య పెద్ద సక్సెసయ్యారనే చెప్పాలి. ఇటీవల మోహన్ బాబు.. నానీ లాంటి స్టార్లతో షోలు సక్సెసయ్యాయి. ఇప్పుడు బ్రహ్మానందం- అనీల్ రావిపూడితో కలిసి అన్ స్టాపబుల్ విత్ ఎన్.బి.కే మూడో ఎపిసోడ్ స్ట్రీమింగుకి రెడీ అవుతోంది. ఈ ఎపిసోడ్ కూడా అదరగొడుతుందనే అభిమానులు వేచి చూస్తున్నారు. దశాబ్దాల కెరీర్ జర్నీ సమాంతరంగా సాగించిన హాస్య బ్రహ్మ బ్రహ్మానందం - నందమూరి బాలకృష్ణ కాంబినేషన్ లో ఎన్నో బ్లాక్ బస్టర్ సినిమాలు ఉన్నాయి. ఎన్నో కామెడీ సన్నివేశాల్లో కలిసి నటించి అభిమానుల్లో నవ్వులు పూయించారు. ఆ ఇద్దరి మధ్యా ఎంతో సాన్నిహిత్యం ఉంది. అందుకే ఆహాలో తాజా ఎపిసోడ్ చాలా ప్రత్యేకంగా ఉంటుందని హిలేరియస్ కామెడీతో కడుపుబ్బా నవ్విస్తుందని భావిస్తున్నారు. నటసింహా బాలకృష్ణ నటించిన అఖండ రేపటి నుంచి థియేటర్లలో వైలెంట్ యాగానికి రెడీ అవుతోంది. దాదాపు 55కోట్ల ప్రీబిజినెస్ చేసిన ఈ చిత్రం అంతకు మించి నెట్ వసూలు చేస్తుందని అంచనా వేస్తున్నారు. థియేటర్లలో అత్యంత భారీగా రిలీజ్ చేసేందుకు సన్నాహకాల్లో ఉంది టీమ్.

## బాలీవుడ్ హీరోయిన్లను వదిలేసి...

# సమంత వెంటపడ్డారా..?



తెలుగు .. తమిళ భాషల్లో సమంత స్టార్ హీరోయిన్ గానే వెలుగొందుతోంది. వివాహమైన తరువాత కూడా తన దూకుడును ఎంత మాత్రం తగ్గించని సమంత విడాకుల తరువాత అదే స్టార్ స్టేటస్ ను కొనసాగించడానికి రంగంలోకి దిగిపోయింది. ఈ నేపథ్యంలో సినిమాలు .. ఐటమ్ సాంగులు .. వెబ్ సిరీస్ లు దేనినీ వదిలేది లేదు అన్నట్టుగా దూసుకుపోతోంది. అందులో భాగంగానే ఆమె 'పుష్ప' సినిమాలో ఒక ఐటమ్ సాంగ్ చేస్తోంది. అందుకు సంబంధించిన ఒక స్టిల్ నిన్న సోషల్ మీడియాలో హల్ చల్ చేసింది. ఇక సమంత బాలీవుడ్ సినిమాలపై ఎక్కువగా ఫోకస్ పెడుతోంది. అక్కడి అవకాశాల కోసం గట్టిగానే ప్రయత్నాలు చేస్తోందనే టాక్ కొంతకాలంగా వినిపిస్తోంది. ఈ నేపథ్యంలో యష్ రాజ్ ఫిలిమ్స్ వారు సమంతకి ఒక భారీ ఆఫర్ ఇచ్చారట. తమ బ్యానర్లో మూడు సినిమాలు చేయవలసి ఉంటుందనే డీల్ ను ఆమె ముందుంచారట. అందుకు సమంత అంగీకరించిందని అంటున్నారు. మూడు సినిమాల మీద సమంతకు ముట్టే పారితోషికం భారీస్థాయిలో ఉందని చెప్పుకుంటున్నారు. అయితే బాలీవుడ్ భామలు ఎంత ఫాస్టుగా ఉంటారనేది అందరికీ తెలిసిందే. వాళ్లు ఇంత గొప్ప అవకాశాన్ని సమంత వరకూ రానిస్తారా? అనేదే ఒక డౌటు. ఇక పెద్ద బ్యానర్లు ఎప్పుడూ కూడా అన్ని భాషల్లోను దగ్గర దగ్గరగా అదే స్థాయి క్రేజ్ ఉన్నవారికి అలాంటి అవకాశాలను ఇస్తుంటారు. తెలుగు .. తమిళ భాషల్లో సమంతకు మంచి క్రేజ్ ఉంది. ఇక హిందీలో ఆమె చేసింది వెబ్ సిరీస్ మాత్రమే. బాలీవుడ్ సినిమాల పరంగా ఆమె కెరియర్ అక్కడ అ ఆ ల నుంచి మొదలు కావలసిందే. అలాంటిది బాలీవుడ్ ముద్దుగుమ్మలను వదిలేసి సమంతతో మూడు సినిమాల డీల్ కుదుర్చుకుంటారా అనేదే సందేహం. ఇక తెలుగులో సమంత నుంచి వచ్చే పెద్ద సినిమా ఏదైనా ఉందీ అంటే అది 'శాకుంతలం' మాత్రమే. గుణశేఖర్ దర్శకత్వం వహించిన ఈ సినిమా శకుంతల - దుష్యంతులకి సంబంధించిన కథతో నిర్మితమైంది. అద్భుతమైన దృశ్యకావ్యంగా ఈ సినిమాను గుణశేఖర్ తీర్చిదిద్దుతున్నాడు. వచ్చే ఏడాదిలో పాన్ ఇండియా స్థాయిలో ఈ సినిమా విడుదలవుతుంది. ఆ సినిమా హిట్ అయితే బాలీవుడ్ లో సమంత క్రేజ్ పెరిగే అవకాశాలు ఉన్నాయి. మరి 'శాకుంతలం' పనులను సైలెంట్ గా చక్కబెడుతున్న గుణశేఖర్ నుంచి ఎప్పుడు ఎనౌన్స్ మెంట్ వస్తుందో చూడాలి.




Printed, Published & Owned by : Sajja Dhananjaya Sarath, Printed at : Apsara Printing Works, 3-2-814, Near Manjeera Lodge, Chappal Bazar, Hyderabad - 27, Published at : 6-2-29/3/13, 3rd Floor (Part 'A'), Doulat Plaza, Lakdikapul, Khairatabad Main Road, Hyderabad - 4. Editor : Sajja Dhananjaya Sarath, RNI: TELTEL / 2017 / 73383, email:editor.prajapalana@gmail.com,prajapalana2017@gmail.com Phone:040-23233989